


# నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 276 | బుధవారం 01-10-2025 | పేజీలు : 12 | వెల-3


## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ.



ఢిల్లీ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 30నంది పత్రిక

'పూర్వోదయ పథకం' కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం సమర్పించిన సీఎం తూర్పు రాష్ట్రాల సమగ్ర అభివ ృద్ధికి పూర్వోదయ పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం. పూర్వోదయ పథకంలో బీహార్, జార?ండ్, బెంగాల్, ఒడిశాతో పాటు ఏపీని ఎంపిక చేసిన కేంద్రం. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలో అభివ ృద్ధికి ప్రణాళికలు రూపొందించినట్లు వివరించిన సీఎం. రాయలసీమలో హార్టీకల్చర్ ప్రోత్సాహానికి ప్రణాళికలు రూపొందించినట్లు వివరించిన

2లో



# జగన్ పాలనలో రైతు ఘోష

2లో

## నెలకు 77 మంది చొప్పున బలవన్మరణం

## 2023లో 925 మంది రైతులు, కూలీలు మృతి

## దేశంలోనే మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్

## శ్మశానాలుగా సాగు భూములు: ఎన్‌సీఆర్‌బీ

## మహిళల ఆత్మగౌరవ భంగంలో దేశంలోనే తొలి స్థానం

రైతు పక్షపాతిగా పదే పదే ప్రకటించుకునే వైసీపీ అధినేత జగన్ పాలనలో నెలకు 77మంది చొప్పున రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారు. కౌలు రైతులతో పాటు వ్యవసాయ కూలీలు, సొంత భూమి సాగు చేసిన రైతులు సైతం సాగు గిట్టుబాటుగాక బలవన్మరణాలకు పాల్పడ్డారు. దేశవ్యాప్తంగా 2023లో ఆత్మహత్యలకు పాల్పడిన అన్నదాతల జాబితాలో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంటే రెండో స్థానంలో కరా?టక, మూడోస్థానంలో

## ఎయిర్‌బస్ బోర్డుతో మంత్రి లోకేశ్ కీలక భేటీ...




రాజధాని పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేశ్, ఎయిర్‌బస్ బోర్డుతో కీలక భేటీ అయ్యారు. ఎయిర్‌బస్‌కు ఏపీ గోల్డ్ స్టాండర్డ్ వేదికని వారికి తెలిపారు. ఏపీలో ఏరోస్పేస్ తయారీ కేంద్రానికి మంత్రి లోకేశ్ ప్రతిపాదన చేశారు. ఏపీలో వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండో ఫెసిలిటేషన్‌కు ఆయన హామీ ఇచ్చారు. రెడీ ఇండస్ట్రియల్ ల్యాండ్, ప్లగ్ అండ్ ప్లే సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన వివరించారు. నైపుణ్యంతో కూడిన టాలెంట్, స్కిల్లింగ్‌లో భాగస్వామ్యాలు కావాలని లోకేశ్ పేర్కొన్నారు. మేకిన్ ఇండియా ఆమలుకు తొలిసారి ఢిల్లీలో ఎయిర్‌బస్ బోర్డుతో సమావేశం అయినట్లు లోకేశ్ తెలిపారు. ఏపీకి రావాలని ఎయిర్‌బస్ ప్రతినిధులను ఆహ్వానం పలికినట్లు పేర్కొన్నారు.

2లో

## వెల్‌కం.. ఎయిర్ బస్



పెట్టుబడులతో ఏపీకి రండి
దిగ్గజ సంస్థకు మంత్రి లోకేశ్ ఆహ్వానం
ప్రపంచ స్థాయి తయారీ కేంద్రం పెట్టండి
పూర్తిగా సహకరిస్తాం..
ప్రధాన యూనిట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ క్లస్టర్‌నూ ఏర్పాటు చేయండి
ఎయిర్ బస్ బోర్డు ముందు మంత్రి ప్రతిపాదన
ఢిల్లీలో ఆ సంస్థ చైర్మన్, ఎండీలతో భేటీ

2లో




# రండి.. చూడండి

## ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి: సీఎం


ఏపీలో అపార అవకాశాలు..
మాకు సుదీర్ఘ తీరప్రాంతం
పరిశ్రమలకు అనుకూల విధానాలు
నైపుణ్యం కలిగిన యువశక్తి..
'స్పీడ్'గా అనుమతులు
విశాఖ భాగస్వామ్య సదస్సుకు తరలిరండి
ఢిల్లీ సీఐఐ సదస్సులో ముఖ్యమంత్రి పిలుపు
సంస్కరణల శిల్పి చంద్రబాబు: కేంద్ర మంత్రి పీయూష్

2లో

"మా రాష్ట్రానికి రండి. మా విధానాలు పరిశీలించండి. ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. భారత్‌లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రమని అన్నారు. సుదీరి తీరప్రాంతం, పరిశ్రమలకు అనుకూలమైన విధానాలతో కూడిన పెట్టుబడి-స్నేహపూర్వక వాతావరణం, సాంకేతిక నైపుణ్యం కలిగిన యువశక్తి వంటివి రాష్ట్రంలో ఉన్నాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్రంలో పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను, ప్రత్యేక ప్రయోజనాలను అందిపుచ్చుకోవాలని పిలుపిచ్చారు. మంగళవారం ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సులో కేంద్ర వాణిజ్య మంత్రి

# కర్నూలు మీదుగా బుల్లెట్ ట్రైన్..!

## కర్నూలు సిటీ రైల్వే స్టేషన్




2లో

## రైల్వే కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ సర్వే

కర్నూలు మీదుగా బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు హైస్పీడ్ బుల్లెట్ రైలు వాయువేగంతో పరుగులు పెట్టనుంది. ఏపీ, తెలంగాణ, కరా?టక రాష్ట్రాల్లో 626 కిలోమీటర్లు పొడవు హైస్పీడ్ రైల్వే కారిడార్ నిర్మాణం కోసం రైల్వే కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ సర్వే నిర్వహిస్తోంది. డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ - చెన్నై, హైదరాబాద్ - బెంగళూరు వయా మహబూబ్‌నగర్, కర్నూలు, డోన్ కారిడార్లు నిర్మాణానికి కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆమోదం తెలిపింది. హైస్పీడ్ బుల్లెట్ రైళ్లు దూసుకుపోవడానికి వీలుగా హైస్పీడ్ ఎలివేటెడ్ ట్రైన్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. హైదరాబాద్ - బెంగళూరు కారిడార్ ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించిందని రైల్వే అధికారులు అంటున్నారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) తయారిలో నిమగ్నమయ్యారు. 621.8 కిలోమీటర్లు, 576.6 కిలో మీటర్లు, 558.2 కిలోమీటర్లు పొడవుతో నిర్మించేలా మూడు ఎలైన్‌మెంట్లు పరిశీలిస్తున్నారు. ఈ కారిడార్‌లో భాగంగా ఏపీలో కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం,

## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..



జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్ తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎంను కలిసిన తిలక్ వర్మ

2లో

## 'నా బీసీ' మాటలు అర్థరహితం.. జగన్‌పై మంత్రి పార్థసారథి సెటైర్లు

2లో





## పాల కలశాలతో దుర్గమ్మకు అభిషేకం

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు

2లో



## స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ గందరగోళం

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై గందరగోళం నెలకొంది. మండల, జిల్లా పరిషత్ ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంపై అధికార కాంగ్రెస్ పార్టీ సహ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అవాక్కవుతున్నారు. మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు, పంచాయతీ ఎన్నికలకు పొంతన లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ గందరగోళంగా ఉందనే అభిప్రాయలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

2లో

# జగన్ పాలనలో రైతు ఘోష

ఆంధ్రప్రదేశ్(925 మంది) ఉన్నాయి. ఇది వైసీపీ ప్రభుత్వంలో రైతులకు లభించిన సహకారానికి నిదర్శనమని రైతు నాయకులు చెబుతున్నారు. కాగా, దేశంలో రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలోనే ఉన్న మన రాష్ట్రం 2020 నుంచి వరుసగా అదే స్థానాన్ని కొనసాగించింది. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడం, అప్పులు, వడ్డీలు, పురుగు మందుల ధరలు, ప్రకృతి వైపరీత్యాలు వంటివి అన్నదాతల ఉసురు తీశాయి. వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారిలో 828మంది పురుషులతో పాటు 97మంది మహిళలు సైతం బలవన్మరణాలకు పాల్పడ్డారు. రైతుల కన్నా వ్యవసాయ కూలీలు ఎక్కువగా ప్రాణాలు తీసుకోవడంతో సాగు భూమలు శ్మశానాలుగా మారినట్లు వివరించింది.

**నేరాల్లోనూ రికార్డే!** మహిళల జోలికొస్తే 21 రోజుల్లోనే మరణ శిక్ష వేస్తామంటూ అసెంబ్లీలో ప్రకటించి చట్టం కూడా చేయలేక 'దిశ' యాప్‌తో సరిపుచ్చిన జగన్ పాలనలో మహిళలపై లైంగిక వేధింపులు, నేరాలు అధికమేనని ఎన్‌సీఆర్‌బీ వెల్లడించింది. దేశంలో 2023లో మహిళలపై జరిగిన లైంగిక వేధింపుల్లో ఏపీ 7వ స్థానంలో ఉండగా, ఇతర నేరాల్లో(22,418 కేసులు) 9వ స్థానంలో నిలిచింది. వృద్ధులపై దాడులు, అఘాయిత్యాల్లో రోజుకు సరాసరి ఐదుకు పైగా కేసులతో ఏకంగా ఆరో స్థానం దక్కించుకుంది. అప్పట్లో రంగనాయకమ్మ, డాక్టర్ సుధాకర్ వంటి వారి పై జరిగిన దౌర్జన్యాల ఫలితమే రాష్ట్రాన్ని ఈ స్థానంలో నిలిపాయని తెలుస్తోం ది. ఎస్సీలపై 2027కేసులతో 7వ స్థానం, ఎస్టీలపై ఆ తర్వాతి స్థానంలో ఏపీ నిలిచింది. ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించడంలో వైసీపీ పాలనలో(2023) ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఎన్‌సీఆర్‌బీ నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా 8,446 ఘటనలు జరగ్గా ఒక్క మన రాష్ట్రంలోనే 2,826 ఘటనలు జరిగాయని పేర్కొంది. దీంతో తొలిస్థానంలో రాష్ట్రం నిలిచిందని, రెండో స్థానంలో మహారాష్ట్ర ఉందని నివేదిక తెలిపింది.

**సైబర్ నేరాల్లో టాప్ టెన్** 2023లో రాష్ట్రంలో సైబర్ నేరాలు పెరిగాయి. 2,341 కేసులతో ఏపీ.. దేశంలోనే పదో స్థానంలో నిలిచింది. వీటిలో ఆర్థిక మోసాలు, ఓటీపీ ఫ్రాడ్స్ ఉన్నాయి. అయితే, హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు, బాలలపై నేరాలు దేశవ్యాప్తంగా తగ్గినట్టే ఏపీలోనూ తగ్గాయని ఎన్‌సీఆర్‌బీ తెలిపింది.

# రండి.. చూడండి

పీయూష్ గోయల్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐతో కలిసి విశాఖలో నిర్వహించే పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు రావాలని పారిశ్రామికవేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం సాదరంగా ఆహ్వానించారు. 'సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి. సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం. ప్రధాని మోదీ వికసిత్ భారత్–2047 రూపొందిస్తే.. మేం స్వరా?ంధ్ర విజన్–2047కు రూపకల్పన చేశాం. రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే మా విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పనిచేస్తున్నాం. రాష్ట్రంలో పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్‌ను అభివృద్ధి చేస్తున్నాం. రేవులు, విమానాశ్రయాలు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేస్తున్నాం. విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పటి నినాదం. పీ4 ద్వారా అది సాధ్యమే' అని స్పష్టంచేశారు.

**15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా..** '2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయడం ప్రారంభిస్తుంది. ఆ తర్వాతి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం' అని చంద్రబాబు తెలిపారు. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోందన్నారు. 'పునరుత్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే.. అందులో ఏపీలోనే 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. సులభతర వాణిజ్య విధానం అమలులో మా రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు చేపట్టాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో మా రాష్ట్రం కీలక భాగస్వామిగా ఉంటుంది' అని వివరించారు.

సహజ పర్యాటక ప్రాంతాలు వనరులు

తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నామని సీఎం చెప్పారు. అడ్వాన్స్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తామన్నారు. రైతులకు లబ్ధి కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోందని చెప్పారు. సహజ పర్యాటక ప్రాంతాలు తమ రాష్ట్రానికి ఉన్న అతిపెద్ద వనరుగా పేర్కొన్నారు.

**చంద్రబాబు.. అభివృద్ధికి చిరునామా**

**అధునాతన సాంకేతికతను నమ్ముతారు: గోయల్**

అంతకుముందు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. చంద్రబాబును ప్రజల జీవితాలను మార్చిన సంస్కరణల శిల్పిగా అభివరి?ంచారు. దేశంలో అభివృద్ధికి ఆయన చిరునామా అని కొనియాడారు. ఏపీలో ఏడో సారి సీఐఐ సదస్సును నిర్వహించనుండడమే రాష్ట్రాభివృద్ధి పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. ఆయన అధునాతన సాంకేతికతను నమ్ముతారన్నారు. విశాఖ, ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కేంద్రాల్లో ప్లగ్–అండ్–ప్లే సౌకర్యాలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు.

**పెట్టుబడులతో రండి..**

**లొట్టే, కియ ప్రతినిధులతో మంత్రులు నారాయణ భేటీ**

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ప్రముఖ బహుళ జాతి కంపెనీ లొట్టే, కియ కార్ల పరిశ్రమ ప్రతినిధులతో మంగళవారం మంత్రులు నారాయణ, బీసీ జనార్దనరెడ్డి సమావేశమయ్యారు. 'రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణం నెలకొంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలవుతోంది. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉంది. అభివృద్ధి దిశగా నడుస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకుగాను ఈ ఏడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా సీఐఐ ఆధ్వర్యంలో 30వ భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తున్నాం. ఆ సదస్సునకు పెట్టుబడి ప్రతిపాదనలతో రండి' అని ఆయా సంస్థల ప్రతినిధులను మంత్రులు కోరారు.

# వెల్‌కం.. ఎయిర్ బస్

ప్రపంచ ప్రఖ్యాత విమాన తయారీ సంస్థ 'ఎయిర్ బస్' పెట్టుబడుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మంగళవారం ఢిల్లీలో ఆ దిగ్గజ సంస్థ పూర్తిస్థాయి బోర్డు ఉన్నత స్థాయి సమావేశానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ హాజరయ్యారు. మొదటిసారి భారతదేశానికి వచ్చిన ఎయిర్ బస్ బోర్డుకు ఈ సందరరేగా ఆయన స్వాగతం పలికారు. ఎయిర్‌బస్ చైర్మన్ రెనీ ఒబెర్మన్‌తో పాటు ఆ సంస్థ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్‌లతో కూడిన బోర్డుకు లోకేశ్ పలు ప్రతిపాదనలు చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఇస్తున్న ప్రాధాన్యాలు, పెట్టుబడుల విధానం, వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండో సౌకర్యం, నిర్దిష‘ గడువులోగా ప్రాజెక్టు అమలు వంటి అంశాలు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్, ప్రపంచస్థాయి పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించిన ఆయన ట్రాక్ రికార్డు గురించి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్ బస్ నేతృత్వంలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. దీనికి అనుబంధంగా సప్లయ్ చైన్‌లో ఎండ్ టు ఎండ్ అనుసంధానానికి టైర్ 1, టైర్ 2 ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటుపై దృష్టి పెట్టామన్నారు. ఏపీలో ఇప్పటికే పరిశ్రమలకు అందుబాటులో భూమి ఉందని వివరించారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తి, గ్లోబల్ క్వాలిటీ మాన్యుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌కు అనుకూలంగా ఉన్న రాష్ట్ర ఏరోస్పేస్ పాలసీని, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను వివరించారు. **ఇంటిగ్రేటెడ్ క్లస్టర్‌నూ ఏర్పాటు చేయండి..** ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన యూనిట్‌తోపాటు సరఫరాదారులు, ఎంఎస్‌ఎంఈలు, భాగస్వాములు కలిసి పనిచేయగల ఇంటిగ్రేటెడ్ క్లస్టర్‌ను సైతం ఏర్పాటు చేయాలని లోకేశ్ కోరారు. ప్రపంచ ఏరోస్పేస్ రంగంలో స్వర? ప్రమాణానికి సూచికగా నిలిచే ఎయిర్‌బస్‌కు అవసరమైన పూర్తి ఎకో సిస్టమ్ అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సమావేశంలో పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా పాల్గొన్నారు. మొదటి సారిగా ఎయిర్‌బస్ బోర్డు భారత్‌కి వచ్చిన నేపథ్యంలో ఆ సంస్థతో దేశ ప్రత్యేక సంబంధాలను మరింతగా బలోపేతం చేసే దిశగా చర్చలు సాగాయని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# గందరగోళంగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

ఈ షెడ్యూల్ వల్ల పోటీ చేసే అభ్యర్థులు, ఓటర్లు అయోమయానికి గురయ్యే పరిస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నడూ ఈ విధంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల కాలేదని ఆయా పార్టీలకు చెందిన నాయకులు అంటున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబరు 9వ తేదీన, రెండవ విడత అక్టోబర్ 13వ తేదీన జారీ కానున్నది. అదే రోజు నుంచి 11, 15వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. పోలింగ్ 23, 27 తేదీల్లో జరగనుండగా, కౌంటింగ్ నవంబర్ 11న నిర్వహిస్తామని ప్రకటించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహిస్తుండగా, మొదటి విడత అక్టోబర్ 17న, రెండో విడత 21న, మూడో విడత 25వ తేదీన నోటిఫికేషన్ జారీ కానున్నది. అదే రోజు నుంచి 19, 23, 27 తేదీల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. విడతల వారీగా ఎన్నికల పోలింగ్ అక్టోబరు 31న, నవంబర్ 4న, 8వ తేదీన నిర్వహించనున్నారు. అదే రోజు ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు. రిజర్వేషన్లను అనుసరించి ఐదేళ్లకోసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నాయకులు చూస్తారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ముగిసి ఏడాదిన్నరకు పైగా అవుతున్నది. మండల, జిల్లా పరిషత్‌ల పాలకవర్గాల పదవీ కాలం ముగిసి ఏడాది దాటింది. ఈ రెండు ఎన్నికలు రాష్ట్రంలో మూడు నుంచి ఆరు మాసాల గ్యాప్‌తో జరుగుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడంతో సెప్టెంబరు నెలాఖరులోగా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు, షెడ్యూల్ విడుదల చేసిన మేరకు ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు జీఓ 9 ఉత్తర్వులు జారీ చేసి రిజర్వేషన్లు ప్రకటించింది. రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా వచ్చే నెల 8వ తేదీన పూర్తి స్థాయి విచారణ జరగనున్నది. మండల, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడం గందర గోళానికి దారి తీసింది. ఈ రెండింటి ఎన్నికల మధ్య కనీసం నెల రోజుల తేడా కూడా లేదు. సాధారణంగా రిజర్వేషన్లను అనుసరించి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందే కొందరు నాయకులు, తమ అదృష్టాన్ని పంచాయతీ ఎన్నికల్లో పరీక్షించుకోవాలని చూస్తారు. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం ఆ విధంగా పోటీ చేసేందుకు కావాల్సిన సమయం ఇవ్వకపోవడంతో స్థానిక నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ పూర్తి కాక ముందు, ఫలితాలు వెలువడక ముందే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఉండడం అయోమయానికి గురి చేస్తున్నది. ఒక అభ్యర్థి రెండు ఎన్నికల్లో ఏక కాలంలో పోటీ చేయడం కష్టం. ఒకవేళ పోటీ చేసినా గుర్తుల గురించి ప్రచారం ఎలా చేసుకోవాలనే ప్రశ్న నెలకొంది. అలాగే ఎంపీటీసీ, జడ్పీటీసీ మొదటి, రెండో విడత ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23, 27 జరగనున్నది. అదే సమయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా ప్రచారం చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అటు.. ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు, ఇటు.. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ప్రచారంతో ఓటర్లు అయోమయానికి గురి కావాల్సి వస్తుంది. దీంతో అభ్యర్థుల గెలుపు ఓటముల్లో ప్రభావం ఉండే అవకాశాలు లేకపోలేదు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్పందించి స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై పునరాలోచన చేయాలని ఆయా రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.

## తమిళనాడు ఎన్నోర్ థర్మల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం... 9 మంది మృతి

తమిళనాడులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చెన్నై సమీపంలోని ఎన్నోర్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘోర దురెటనలో తొమ్మిది మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే, తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (%టాంచీ+జుణజూ%)కు చెందిన ఎన్నోర్ థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్త భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. శనివారం ఉదయం 10 గంటల సమయంలో కార్మికులు విధుల్లో నిమగ్నమై ఉండగా, భవనం ఒక్కసారిగా కూలిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక, విపత్తు నిర్వహణ బృందాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో కొందరిని సురక్షితంగా బయటకు తీయగలిగినా, అప్పటికే 9 మంది కార్మికులు మృతి చెందినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ.

సీఎం చంద్రబాబు. ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటల ప్రోత్సాహానికి ప్రణాళికలు. కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించామన్న సీఎం.

ఈ రంగాల్లో పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయన్న సీఎం చంద్రబాబు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందన్న సీఎం. ఆర్థికాభివృద్ధికి దోహదం చేసేలా భారీగా నిధులు ఇవ్వాలని సీఎం వినతి.

## కర్నూలు మీదుగా బుల్లెట్ ట్రైన్..!

దుద్దేబండ, హిందుపురం రైల్వే స్టేషన్లు నిర్మించేలా ప్రతిపాధించారు. ఏపీలో 263.3 కిలోమీటర్లు, తెలంగాణలో 218.5 కిలో మీటర్లు, కరా?టకలో 94.80 కిలోమీటర్లు హైస్పీడ్ రైలు మార్గం నిర్మిస్తారు. డబుల్ లైన్, లూప్‌లైన్స్, సైడింగ్‌లు కలిపి మొత్తం 1,363 కిలోమీటర్లు రైలు మార్గం నిర్మాణానికి సర్వే జరుగుతుంది. ఈ సర్వేను రైల్వే కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ సర్వే నిర్వహిస్తోంది. ఈ మార్గం పూర్తయితే హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ట్రైన్ వేగాన్ని బట్టి కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చు. ఈ ప్రాజెక్టులో భాగంగా తుంగభద్ర, హంద్రీ నదులపై నూతన రైల్వే వంతెనలు నిర్మించాల్సి ఉంది. తుంగభద్ర నదిలో వంతెనల నిర్మాణం కోసం జియోటెక్నికల్ ఇన్వేస్టిగేషన్ కోసం బోర్ హెూల్స్ వేయాల్సి ఉంది. అందుకు అనుమతి కోరుతూ రైట్స్ లిమిటెడ్ అసిస్టెంట్ మేనేజరు సౌరబ్ మంగళవారం జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రారెడ్డికి లేఖ రాశారు.

## ఎయిర్‌బస్ బోర్డుతో మంత్రి లోకేశ్ కీలక భేటీ...

పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఏపీలో ఉందని స్పష్టం చేశారు. ప్రొగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రోత్సాహకాలు ఉంటాయని వివరించారు. మల్టీపుల్ ఏరోస్పేస్ కారిడార్, పోర్టులతో అనుసంధానంపై బోర్డు సభ్యులకు లోకేశ్ వివరణ ఇచ్చారు. ప్రఖ్యాత కంపెనీ ఎయిర్ బస్ కోసం ఏపీ ముందడుగు వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా పర్యటన కొనసాగుతోందని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ వివరణకు ఎయిర్‌బస్ బోర్డు సభ్యులు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ చర్చలు సఫలం అయితే.. త్వరలో భారత్‌కు ఏరోస్పేస్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ మారుతుంది.

## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..

ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందరరేగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందరరేగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్–2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

**రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు** జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృషా?రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వేడుకలో అతిపెద్ద బతుకమ్మ, అతిపెద్ద జానపద నృత్యంగా సరూర్ నగర్ బతుకమ్మ వేడుక రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

## పాల కలశాలతో దుర్గమ్మకు అభిషేకం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిత్తూరు జిల్లా వి.కోటలో 4,501 కలశాలతో మహిళలు దుర్గమ్మకు పాలాభిషేకం చేసి రికార్డు సృష్టించారు. వి.కోటలో ఏటా దుర్గమ్మకు దుర్గాష్టమి రోజున పాల కలశాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈసారి కూడా మంగళవారం మహిళలు పాల కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు పరిశీలించి.. 4,501 మంది మహిళలు పా ల కలశాలను 2 కి.మీ. మేర ప్రదర్శనగా తీసుకొచ్చి 4 గంట ల్లో అమ్మవారికి సమర్పించడం రికార్డుగా నమోదు చేశారు.

## 'నా బీసీ' మాటలు అర్థరహితం.. జగన్‌పై మంత్రి పార్థసారథి సెటైర్లు

నేతి బీరకాయలో నేతి ఎలా అయితే ఉండదో.. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదని విమర్శించారు. బీసీ నాయకుడు చంద్రయ్యను వైసీపీ పాలనలో హత్య చేస్తే, ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుంటే వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. దీన్ని బట్టి వైసీపీకి బీసీల పట్ల ప్రేమ ఎంత అనేది అర్థం అవుతోందన్నారు. జగన్ పాలనలో అన్ని ముఖ్యమైన పదవుల్లో గానీ, అఖరికి పార్టీ పదవుల్లో కూడా అగ్రవర?లతో, వారి సంబంధించిన సామాజికవర్గంతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. వైసీపీ రౌడీల చేతుల్లో, వైసీపీ ఆరాచక శక్తుల చేతుల్లో చంద్రయ్య బలయ్యాడని.. అన్యాయంగా బలైన చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దీనికి వైసీపీలో బీసీలు అని చెప్పుకుంటున్న నాయకులు అందరూ కూడా సమాధానం చెప్పాల్సిందే అని మంత్రి డిమాండ్ చేశారు. వైసీపీలో బీసీలకు న్యాయం జరిగే పరిస్థితి లేనేలేదన్నారు. గతంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కేవలం నామమాత్రంగా కుర్చీలకు పరిమితం చేశారని మండిపడ్డారు. కొంతమందికి కుర్చీలు కూడా లేకుండా చేసి బీసీ కార్పొరేషన్ చైర్మన్లను అవమానించిన వైసీపీ తీరును ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు సామాజిక గౌరవం పెంచే విధంగా ప్రజలందరూ కూడా ఆలోచన చేయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏ రాష్ట్రంలో కూడా మద్యం దుకాణాలు బీసీలకు కేటాయించిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వంలో గౌడ కులస్తులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్ కేటాయించడం, బలహీన వర్గాలు ఆర్థికంగా బలపడాలనే కాంక్ష తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో ఏవిధంగా ఉందో.. కూటమి ప్రభుత్వ ఆలోచన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. బీసీల హక్కులను కాపాడేందుకు త్వరలో ఒక చట్టాన్ని తీసుకొస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

## తొక్కిసలాట ఘటనపై హీరో విజయ్ వీడియో విడుదల.. కౌంటర్ ఇచ్చిన డీఎంకే

**ఒక వీడియో చేయడానికి నాలుగు రోజులు పట్టిందా అని నిలదీత**

**పలువురి మృతికి కారణమైనందుకు విజయ్ బాధ్యత వహించాలని ఎంపీ డిమాండ్**

**పోలీసుల మాట విని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదన్న కనిమొళి**




తమిళనాడులోని కరూర్ ప్రచార సభలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ విడుదల చేసిన వీడియో సందేశంపై అధికార డీఎంకే స్పందించింది. "ముఖ్యమంత్రి సార్, మీరు నాపై కక్ష తీర్చుకోవాలనుకుంటే నన్ను ఏదైనా చేయండి, కానీ ప్రజల జోలికి వెళ్లకండి" అని విజయ్ ఆ వీడియోలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన డీఎంకే, ఈ వీడియోను విడుదల చేయడానికి నాలుగు రోజులు పట్టిందా అని విమర్శించింది. డీఎంకే అధికార ప్రతినిధి శరవణన్ మాట్లాడుతూ, అంతా రాసుకొచ్చి మాట్లాడుతున్నారని, ఒక వీడియో చేయడానికి నాలుగు రోజుల సమయం పడుతుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి పలువురి మృతికి కారణమైనందుకు విజయ్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తప్పు చేశాననే భావనతోనే ఆ తొక్కిసలాట జరిగిన స్థలం నుంచి విజయ్ వెళ్లిపోయాడని డీఎంకే ఎంపీ రాజా విమర్శించారు. టీవీకే నాయకులు పోలీసుల మాట విని ఉంటే ఈ దురెటన జరగకపోయి ఉండేదని మరో ఎంపీ కనిమొళి అన్నారు.

# ధర్మప్రచారరథం సమర్పణ





శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం సెప్టెంబర్ 30 (నంది పత్రిక) హైదరాబాద్ వాస్తవ్యులైన శ్రీ బాలం సుధీర్ దేవస్థానానికి ధర్మప్రచార రథాన్ని విరాళంగా సమర్పించారు. సుమారు రూ. 72 లక్షల వ్యయంతో ఈ రథాన్ని రూపొందించినట్లుగా దాత తెలియజేశారు. ఆలయ నమూనాలో రూపొందించబడిన ఈ ధర్మప్రచారరథంలో శ్రీస్వామిఅమ్మవార్ల అనుక ృతమూర్తులు నెలకొల్పబడ్డారు. అదేవిధంగా కల్యాణమూర్తులు నెలకొల్పబడ్డారు. వాహనానికి ముందువైపు సాక్షిగణపతి వారి ప్రతిరూపాన్ని నెలకొల్పడం జరిగింది. రథానికి వెనుకవైపున దక్షిణామూర్తి, కుడివైపున గణపతి, కుమారస్వామివార్లను నెలకొల్పబడ్డారు. ఈ రోజు (30.09.2025) ఉదయం గంగాధర మండపం వద్ద ఈ ధర్మప్రచారరథానికి శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, దేవస్థాన చైర్మెన్ గా నియామకం కాబడిన శ్రీ పి. రమేష్ నాయుడు, అర్చక స్వాములు, వేదపండితులు, అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో దేవస్థానం తరుపున ధర్మప్రచార కార్యక్రమాలను నిర్వహించేందుకు వినియోగించ బడుతుం దన్నారు. ఈ ధర్మరథం అనంతరం దాత మాట్లాడుతూ దేవస్థానానికి ధర్మప్రచారరథాన్ని సమర్పించడం తమ పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నామన్నారు. శ్రీస్వామి అమ్మవార్ల అనుగ్రహంతో తమకు ఈ అద ృష్టం కలిగిందన్నారు.



# భద్రాచలం వద్ద గోదావరి నదికి 2వ ప్రమాద హెచ్చరిక జారీ

**ముంపు ప్రాంత ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**ప్రజలు ఎవ్వరు నదిలోకి వెళ్లవద్దు..ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి చేయరాదు**

**బోట్లు , గజఈతగాళ్లను సిద్ధం చేయాలి**

**గర్భిణీలు, వృద్దులు, పిల్లలు, విభిన్న ప్రతిభావంతులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**అధికారులు, గ్రామ,మండల స్థాయి అధికారులెవరూ ప్రధాన కార్యస్థానం విడిచి వెళ్ళవద్దు**

**ప్రజలు అధికారులతో సహకరించి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలి**

**వరద ఉధృతి ఎక్కువగా ఉన్న కాజ్ వే, కల్వర్టుల వద్ద ప్రజలు ప్రయాణించకుండా చూడాలి**

**అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం**

ఏలూరుచీఫ్ బ్యూరో, సెప్టెంబర్, 30 :నంది పత్రిక గోదావరి నదికి భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయిన ద ృష్ట్యా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా ముందస్తు ప్రణాళికతో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు బోట్లు , గజఈతగాళ్లను సిద్ధం చేయాలనీ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముంపు ప్రమాదం ఉండే ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముఖ్యంగా గరిణీలు, వ ృద్దులు, పిల్లలు, దీరెకాలిక వ్యాధులతో బాధపడేవారిని, విభిన్న ప్రతిభావంతులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రసవానికి సిద్ధంగా ఉన్న గరిణీలను దగ్గరలోని సిహెచ్సి లకు తరలించాలన్నారు. వరద ఉధ ృతి ఎక్కువగా ఉన్న కాజ్ వే, కల్వర్టుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని, ప్రజలు ప్రయాణించకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శిధిలావస్థలో ఉన్న భవనాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వరద ఉధ ృతి ఎక్కువగా ఉన్న నదులు, కాలువలు, చెర్వులలోనికి స్నానం, చేపలు పట్టేందుకు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సంసిద్ధత చర్యలు తీసుకోవాలని, వరద పునరావాస కేంద్రాలలోను, సహాయక చర్యలు తీసుకొనే ప్రదేశంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని, జెనరేటర్లు ఏర్పాటుచేయాలని కలెక్టర్ విద్యుత్ శాఖ



అధికారులను ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాలలో ముఖ్యంగా కొండ ప్రాంతాలలో నివసించే వారికి నిత్యావసర సరుకులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను ముంపు ప్రాంతాలలో ముఖ్యంగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో సిద్ధం చేయాలని రెవిన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద తీవ్రత ఎక్కువగా ఉన్న ద ృష్ట్యా గోదావరి నదీ తీరప్రాంత ప్రజలు అధికారులతో సహకరించి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రమాద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.

# జీఎస్టీ 2.0 తగ్గింపు సేవలు ప్రజలకు చేరాలి





**ధరల తగ్గుదల ప్రయోజనాలు ప్రజలకు అందాలనేది ప్రభుత్వం ఆకాంక్ష....**

**అవగాహన కోసం రాష్ట ప్రభుత్వం ఆధ్వర్యంలో విస్తృతంగా కార్యక్రమాలు....**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....**

కొత్తపేట చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 30 నంది పత్రిక దసరా కానుకగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన జీఎస్టీ తగ్గింపు, స్లాబుల కుదింపు, పలు వస్తువులపై జీఎస్టీ రద్దు తదితర అంశాలకు సంబంధించిన ప్రయోజనాలు ప్రజలకు అందాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం కొత్తపేట లోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ను ఆయన సందర్శించారు. నూతన జీఎస్టీ స్లాబుల అమలు తరువాత అందుబాటులోకి వచ్చిన ధరలను పరిశీలించారు. తగ్గిన ధరలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న జీఎస్టీ ఐదు స్లాబుల విధానం నుంచి రెండు స్లాబుల విధానానికి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం 5%,18% స్లాబులు మాత్రమే అమల్లో ఉన్నాయన్నారు. 5 శాతం టాక్స్ ఉన్న ఉత్పత్తుల మీద 0 శాతానికి, 18 శాతం టాక్స్ ఉన్న ఉత్పత్తుల మీద 5 శాతానికి పన్ను తగ్గించడంతో నూటికి 99% పేద, మధ్యతరగతి వర్గాలు వినియోగించే నిత్యావసర వస్తువులు ధరలు తగ్గాయని ఆయన అన్నారు. ప్రధానంగా నిత్యవసర వస్తువులు, కిరాణా, స్టేషనరీ, పాల ఉత్పత్తులు మరీ ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు తగ్గాయని తెలియజేశారు. జీఎస్టీ తగ్గుదలతో సెలూన్, జిమ్ వంటి సేవా రంగాల ధరలు సైతం సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. వ్యవసాయ రంగానికి చెందిన పరికరాల ధరలు తగ్గాయని దీనితో రైతులకు లబ్ధి జరగనుందన్నారు. టీవీలు,ఫ్రిజ్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల ధరలు తగ్గాయని, సిమెంటుపై 28 శాతం ఉన్న టాక్స్ ను 18 శాతానికి తగ్గించడంతో పది శాతం పన్ను వినియోగదారులకు ఆదా అవుతుందన్నారు. నిర్మాణ రంగానికి చెందిన వస్తువులు ధరలు తగ్గడంతో ఆ రంగం మరింత పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ తగ్గుదలతో రాష్ట్రంపై 8వేల కోట్ల ఆర్థిక భారం పడనుందని అయితే ఆ ఎనిమిది వేల కోట్లు ప్రజలకు లబ్ధి జరగనుందని తెలిపారు. అత్యవసర మందులపై టాక్స్ ఎత్తివేయడంతో ప్రజలకు లబ్ధి జరుగుతుందన్నారు. జీవిత, ఆరోగ్య బీమాకు టాక్స్ రద్దు చేయడంతో ఆ మేరకు వినియోగదారులకు బీమా సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని వ్యాఖ్యానించారు. జీఎస్టీ స్లాబుల కుదింపు వల్ల రూ.500 దొరికే కొన్ని వస్తువులు రూ.300 నుంచి రూ. 350 వరకు లభించడం గమనించామన్నారు.జీఎస్టీ స్లాబుల కుదింపు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫలితాలు సామాన్యులకు అందాలనే తలంపుతో అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సభలు సమావేశాలు, క్యాంపెయినింగ్ లతో ప్రజలను చైతన్యవంతం చేయడానికి క ృషి చేస్తుందన్నారు. వ్యాపార, వాణిజ్య వర్గాలు సైతం ఇందుకు సహకరించాలని కోరారు. ఎమ్మార్పీ రేట్ల మీద ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు వ్యాపార వర్గాలు జీఎస్టీ పర్సంటేజ్ తగ్గించి అమ్మకాలు జరపకపోయినా, తగ్గిన జీఎస్టీ వినియోగదారులకు అందకుండా చేసినా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వ్యాపార వర్గాలకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రజలకు లబ్ధి జరగాలని ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుందన్న అంశాన్ని వ్యాపార వర్గాలు సైతం అర్థం చేసుకోవాలన్నారు. జీఎస్టీ తగ్గుదలతో అమ్మకాలు పెరుగుతాయని తద్వారా వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందని, వ్యాపార వర్గాల వారు ఇప్పటివరకు 10 వస్తువులమైన వారు 20 వస్తువులు అమ్మడం ద్వారా వ్యాపారాభివ ృద్ధి జరిగి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జీఎస్టీ తగ్గుదలను ప్రజలకు అందకుండా సొంత లాభానికి వాడుకుంటే శిక్షార్హులు అవుతారని ఆయన వ్యాఖ్యానించారు.నంబూరి రెడ్డియ్య,కంఠంశెట్టి శ్రీను,బూసి జయలక్ష్మి భాస్కరరావు,పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి,తమ్మన సాయిప్రసాద్ ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పేదలకు వరం-బిజెపి



పాములపాడు సెప్టెంబర్ 30 (నందిపత్రిక): కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు పేద, మధ్యతరగతి ప్రజలకు వరమని పాములపాడు మండల బిజెపి అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారాం అమలు చేసిన జీఎస్టీ తగ్గింపు పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవన్, నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు సూచన మేరకు పాములపాడు మండలంలో జిఎస్టి తగ్గింపు పై దుకాణదారులకు మరియు ప్రజలకు అవగాహన పరుస్తూ ప్రచారం ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుపై కేంద్రం తీసుకున్న చర్యలను వివరిస్తూ పలువురికి తగ్గింపు ధరల కరపత్రాలను పంచుతూ అవగాహన పరుస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ తగ్గింపునకు తగిన చర్యలు తీసుకున్నారని, కేంద్ర ప్రభుత్వం 370 వస్తువులపై జీఎస్టీ తగ్గించిందని వివరించారు. ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్ నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్త ృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షులు లింగాల గోపాలక ృష?య్య, పెంచిక పల్లె నాగలింగమయ్య, చెల్లిమిల్ల మాజీ బిజెపి మండల అధ్యక్షుడు లోకేష్, రుద్రవరం కాంచానం వేణు, మల్లికార్జున, మక్బూల్, రుద్రవరం హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై ఉక్కుపాదం: సజ్జనార్



హైదరాబాద్ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 30నంది పత్రిక హైదరాబాద్ నూతన పోలీసు కమిషనర్గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. "దేశంలో వేగంగా అభివ ృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్. ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రగ్స్. దీనిపై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు

## అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 30 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం క్షేత్రాన్ని మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా దర్శించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కు వేద పండితులు పూర?కుంభముతో ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె శ్రీ స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలన్ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆమె తమిళనాడు హైకోర్టు జడ్జి జస్టిస్ ఆశ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆళ్లగడ్డ తాసిల్దార్ జ్యోతి రత్నం కుమారి, ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, రెవిన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎగువ అహోబిలం క్షేత్రంలో హైకోర్టు జడ్జి పూజలు...



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 30 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలం క్షేత్రాన్ని మంగళవారం మద్రాసు హైకోర్టు జడ్జి జస్టిస్ ఆశ దర్శించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి, శ్రీ చెంచులక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆమెకు వేద పండితులు పూర?కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె దిగువ అహోబిలంలో శ్రీ ప్రహ్లాద వర్ధ స్వామి వారికి అష్టోత్తర పూజ, శ్రీ అమ ృతవల్లి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.





# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు ద్వారా పశ్చిమగోదావరి జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి.




## కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ.

**భీమవరం చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 30 నంది పత్రిక** కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు మంగళవారం నాడు జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, పీఏసీ చైర్మన్ భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాక ృష?, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందరరేగా ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖ, పౌరసరఫరాలు తదితర శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును సమీక్షించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తోందని వాటి ఫలాలు ప్రజలకు చేరాలంటే అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానమంత్రి ముద్ర యోజన కింద బ్యాంకులు లబ్ధిదారులకు విరివిగా రుణాలు మంజూరు చేసి పేద వర్గాల ఆర్థిక పురోగతికి చేయూతనివ్వాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారి జిల్లాలో చేపట్టిన జల జీవన్ మిషన్ పనుల గురించి వివరిస్తూ జిల్లాలో జెజెఎం క్రింద రూ.1,735 కోట్ల అంచనా వ్యయంతో 1,489 పనులకు మంజూరు చేయడం జరిగింది అన్నారు. వీటిలో రూ.1,400 కోట్లను వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మంజూరు చేయడం జరిగిందని, దీనికి అవసరమైన స్థల సేకరణను విజ్ఞేశ్వరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జెజెఎం క్రింద రూ.100.83 కోట్లు ఖర్చు చేసి 877 పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందరరేలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ జెజెఎం పనులు మంజూరు కాలేదో వివరాలను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి నాబార్డ్, సిఆర్ఎఫ్, సి ఆర్ ఐ ఎఫ్ పనులు ప్రగతి గురించి సంబంధిత అధికారులను కేంద్రమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేలో భీమవరం శాసనసభ్యులు మాట్లాడుతూ భీమవరం యనమదుర్రు డ్రైన్ పై అసంపూర్తి నిర్మాణంలో ఉన్న మూడు వంతులకు అప్రోచ్ రోడ్డులతో పూర్తి చేయవలసి ఉందని దీనికి అంచనావేయంగా రూ.36 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ విషయమై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రస్తావించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ద ృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది తెలిపారు. తాడేపల్లిగూడెం, తణుకు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ శాసనసభ్యులు మాట్లాడుతూ రోడ్ల గుంతలు పూడ్చడంతో ప్రయోజనం లేదని, మందపాటి సింగిల్ లేయర్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందరరేగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లాలో అమలవుతున్న వివిధ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలు తీరును డిఎంహెచ్ఓ సమావేశంలో వివరించారు. వ్యవసాయ శాఖ పై సమీక్షిస్తూ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని రైతులు కోరిన విధంగా యూరియా సరఫరా చేయడం జరిగిందని, జిల్లాలో వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగంలో మన జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందని తెలిపారు. అలాగే డ్వాక్రా మహిళలతో గుర్రపు డెక్క ద్వారా వర్మీ కంపోస్ట్ తయారీని ప్రారంభించి రైతులకు అమ్మకాలు చేపట్టడం జరిగిందని, ఈ కంపోస్ట్ కు అధిక పోషక విలువలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో రుజువైందని వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు వివరించారు. గ ృహ నిర్మాణాలపై జరిగిన చర్చలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు టిడ్కో గ ృహ నిర్మాణాలపై ప్రస్తావిస్తూ పది సంవత్సరాల క్రితం ప్రారంభించిన ప్రాజెక్టు కారణంగా కొంతమందికి వయోపరిమితి దాటిపోవడంతో లోన్లు మంజూరు కావడం లేదని, వారు కట్టిన డబ్బులు వెనక్కి ఇవ్వాలని కొంతమంది కోరుతున్నారని ఈ సమస్యలకు పరిష్కార మార్గాలను చూపాలని కోరారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టుతున్న ప్రచార ప్రక్రియను మంత్రికి వివరించారు. జీఎస్టీ సంస్కరణల అమలులో భాగంగా ధరల తగ్గుదలపై ప్రజలకు తెలియజేసేందుకు ఎగ్జిబిషన్స్, ర్యాలీలు, వర్క్ షాప్ లు సచివాలయ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత గత సమన్వయ కమిటీలు తీసుకున్న నిర?యాలపై తీసుకున్న చర్యలపై సంబంధిత అధికారులు సమావేశానికి నివేదించారు. ఈ సందరరేగా సూపర్ జిఎస్టి....సూపర్ సేవింగ్స్ కరపత్రాన్ని కేంద్ర మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాక ృష?, జెసి టి .రాహుల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ఎం.శ్రీహరి, ఆర్డిఓ దాసిరాజు, డిపిఓ ఎం. రామనాథరెడ్డి, సిపిఓ కె. శ్రీనివాసరావు, డ్వామా పీ.డి డాక్టర్. కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, డిఎం అండ్ హెచ్ ఓ జి. గీతాబాయి, డి సి హెచ్ ఎస్ పి సూర్యనారాయణ, జిల్లా గ ృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఎల్ డి ఎం నాగేంద్రప్ర సాద్, ఆర్ అండ్ బి ఎస్. ఇ ఎ. శ్రీనివాస్, జిల్లా లేబర్ ఆఫీసర్ ఎ.లక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు కె.రామచంద్రారెడ్డి, ఏసుబాబు, టి.రామకుమార్, బి.విజయ సారథి, ఎం. అంజయ్య, జి.కృష?మోహన్, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు...



# దసరా వేషాల పోటీలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం




**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 30. (నంది పత్రిక ):**నంద్యాలలో స్మార్ట్ సిటీ వారు అక్టోబర్ 11వ తేదీ రాత్రి 9 గంటలకు స్థానిక పద్మావతి నగర్ లో గల ఇండోర్ స్టేడియం నందు నిర్వహించే దసరా వేషాల పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ లను ఆహ్వానించడం జరిగింది.ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దసరా వేషాలకు సహకరించిన గంగిశెట్టి దీపక్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 50వేల రూపాయలు రెండవ బహుమతిగా 30 వేల రూపాయలు మూడవ బహుమతిగా 20వేల రూపాయలు మరియు పోటీలలో పాల్గొన్న ప్రతి టీంకు 10 వేల ప్రోత్సాహ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నంద్యాల , నంద్యాల చుట్టుపక్కల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8 వార్డు టిడిపి ఇంచార్జ్ ఉప్పరి సుబ్రహ్మణ్యం (సుబ్రి), స్మార్ట్ సిటీ సభ్యులు బంటీ, ప్రదీప్ రెడ్డి , అడ్వకేట్ గంగిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యావ్యవస్థ పటిష్టతకు, మేధావులు, ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలి

**-విద్యార్థుల్లో నైతిక పరివర్తనకు పూనుకోవాలి**

**-స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు బ్రదర్ అబ్దుల్ హఫీజ్**




**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 30. (నంది పత్రిక ):**విద్యా వ్యవస్థ పటిష్టతకు, డ్రాప్ అవుట్స్ గుర్తించుటకు మేధావులు, ప్రజా సంఘాలు కలిసి పనిచేయాలని, ఐక్యంగా ఉపక్రమించాలిని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు బ్రదర్ అబ్దుల్ హఫీజ్ అభ్యర్థించారు. సంస్థాగత పర్యటనలో భాగంగా సోమవారం నంద్యాల సందర్శనలో ప్రముఖులు, మేధావులతో అంటి కోట మస్జిద్ లో విద్యా సంస్కరణలు– అభివ ృద్ధి అన్న అంశంపై నిర్వహించిన "రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఓ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బ్రదర్ అమీర్ షాహిద్,బ్రదర్ హాఫిజ్ జమాఅతె ఇస్లామీ హింద్ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్, జిల్లా బాధ్యులు హాఫీజ్ జమాన్, ఆల్ మేవా అబులైస్, నబీరసూల్, అడ్వకేట్ ఖాదిరి, డా. ఫురా?న్ నదీమ్, నంద్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అఖ్తర్, ఆపిల్ స్కూల్ కరెస్పాండెన్డట్ ఇరానీ, విశ్రాంత లెక్చరర్ ఖాదర్ వలి, విశ్రాంత ఉపాధ్యాయులు ఫిరోజ్ సిద్దీఖ్, అబ్దుల్ అలీం, జకరియా, యూనూస్, ఫయాజ్, కాంగ్రెస్ మస్తాన్ తదితరులు మాట్లాడుతు పేదరికం, అవగాహన లోపం వల్ల చాలా మంది డ్రాప్ అవుట్ అయి విద్యకు దూరం అవుతున్నట్టు తెలిపారు. విద్యతో పాటు ఉపాధి ఆవశ్యకత, పాఠశాలల ఏర్పాటు పై ఉమ్మడి ప్రయత్నానికి అంగీకరించారు. ఎస్ఐఒ పతాక ఆవిష్కరణ అనంతరం బ్రదర్ హఫీజ్ క్యాడర్ మీట్లో ముఖ్య ఉపన్యాసం చేస్తూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలని, ఉత్తమ సమాజం నిర్మాణం లో పాలుపంచుకోవాలని జాతీయ అధ్యక్షులు సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల, కర్నూలు, ప్రకాశం జిల్లాల విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని హాస్పిటల్ ముందు ధర్నా





## -మంత్రి ఫరూక్ కి వినతి పత్రం

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 30. (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల పెండింగ్ మూడు నెలల పెండింగ్ విత్తనాలు ఇవ్వాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో హాస్పిటల్ ముందు ధర్నా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు సిఐటియు జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ప్రసాదు లు పాల్గొని మాట్లాడుతూ శానిటేషన్ కాంట్రాక్టర్ అదిగో అప్పుడిస్తాం ఇదిగో ఎప్పుడు ఇస్తామని మూడు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని ఈ వేతనాలు ఇవ్వమని అడుగుతుంటే బెదిరింపులకు దిగుతున్నారని అలాగే ఈ రోజుతో టెండర్ మారి కొత్త కాంట్రాక్టర్లు వచ్చారని టెండర్లు మారినందువల్ల వేతనాలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే మూడు నెలల నుండి ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తామని తప్పుడు మాటలు చెప్పి మూడు నెలల కాలం గడిపారని రేపటి నుంచి కొత్త కాంట్రాక్టర్ వస్తే పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ నాటకాలు ఆడుతున్నాడని మూడు నెలల వేతనాలు ఇవ్వకుంటే ఏ రకంగా ఇంటి బాడుగ లు కడతారు పిల్లల స్కూల్ ఫీజులు ఏ రకంగా కడతారు ఏ రకంగా తిండి తింటారు ఇక్కడున్నటువంటి సూపర్డెంట్ సమాధానం చెప్పాలని వారు అన్నారు .అనంతరం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని కలిసిన సందరరేగా మంత్రివర్యులు కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది అందుకు స్పందించిన కాంట్రాక్టర్ బాలనాగిరెడ్డి వెంటనే ఈరోజు సాయంత్రం లోపు ఒక నేల వేతనం వేస్తాను రెండు రోజులు ఆగి మరో రెండు వేతనాలు చేస్తామని చెప్పడం జరిగిందని ఈ సందరరేగా మంత్రి ఫరూక్ కి కార్మికుల తరపున సిఐటియు తరపున ధన్యవాదాలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు ఫాతిమా చెన్నమ్మ, మహేష్, చెన్నయ్య, కిరణ్, వెంకటేశ్వరమ్మ సులోచన హరిప్రియ సునీత ఏ లక్ష్మీదేవి మంగమ్మ లీలావతి తోపాటు శానిటేషన్ కార్మికులందరూ పాల్గొన్నారు.







# రైతు గ్రూపులకు డ్రోనుల పంపిణీ

**నంది పత్రిక గడివేముల**ఈరోజు శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారు, పాణ్యం శాసనసభ సభ్యులు గారిచే గని గ్రామం మరియు బిలకలగూడూరు గ్రామం రైతు గ్రూపుల సభ్యులకు కిసాన్ డ్రోనులు పంపిణీ చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం రైతు గ్రూపులకు ఎనిమిది లక్షల రూపాయల ప్రభుత్వ సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ ఆర్.కే.వి.వై పథకం కింద రైతు గ్రూపులకు కిసాన్ డ్రోన్లు ఇస్తుంది. డ్రోన్ల ద్వారా పురుగుమందులు, నానో యూరియా ,నానో డిఏపి పంటలకు సులభంగా పిచికారి చేసుకోవచ్చు. డ్రోన్స్ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా వ్యవసాయ ఖర్చులను తగ్గించుకోవచ్చు. ఈ కార్యక్రమంలో జీకే . పవన్ కుమార్ ,మండల వ్యవసాయ అధికారి, గని గ్రామం నాయకులు వి మురళి మోహన్ రెడ్డి గారు, వై హర్షవర్ధన్ గారు, గడివేముల ఎఫ్. పి. ఓ గ్రూపు సభ్యులు, బిలకలగూడూరు నాయకులు పి. జయప్రకాశ్ రెడ్డి గారు ,వి సుదర్శన్ రెడ్డి గారు, అరుణాచలం గ్రూపు సభ్యులు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ సుబేతుల్లా మరియు రైతులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్లపై పర్యవేక్షణ తప్పనిసరి

**కోఆర్డినేటర్లకు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం**

**మూడు పూటలా తనిఖీ చేయాలని సూచన**

**ఆహార నాణ్యతలో రాజీ పడొద్దని స్పష్టీకరణ**

**పరిసరాల పరిశుభ్రత, శుభ్రంగా ఆహారం వడ్డించాల్సిందే**

**అభివృద్ధి పనుల వద్ద వర్క్ ఇన్స్పెక్టర్లు తప్పనిసరిగా ఉండాలి**

**కర్నూలు నంది పత్రిక....** నగరంలోని 5 అన్న క్యాంటీన్లపై కోఆర్డినేటర్ల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి రోజు మూడు పూటలా స్వయంగా తనిఖీ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం ఆయన పరిమళ నగర్, ప్రభుత్వ ఆసుపత్రి, సెట్కూరు కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్లను అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు అందించే అన్నపూర? భోజనంలో ఎటువంటి రాజీ ఉండకూడదని, ఆహార నాణ్యతను మూడు పూటలా కచ్చితంగా పరిశీలించాలని సూచించారు. వడ్డించే సమయం, పరిసరాల పరిశుభ్రత, పాత్రల శుభ్రత, శ్రద్ధగా ఆహారం వడ్డించడం అన్నీ తప్పనిసరిగా పాటించాలని, ఆహారం వడ్డించే సిబ్బంది చేతులకు బ్లౌజులు, రక్షణ వస్త్రాలు వేసుకోవాలని సూచించారు.అలాగే నగరంలో జరుగుతున్న అభివ ృద్ధి పనుల వద్ద వర్క్ ఇన్స్పెక్టర్లు తప్పనిసరిగా ఉండాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ ప్లాజా వద్ద పెయింటింగ్ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, అక్కడ వర్క్ ఇన్స్పెక్టర్ అందుబాటులో లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.



# వైయస్సార్సిపి కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

**-డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ**
**- జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి**



**కొత్తపల్లి - నంది పత్రిక :** కూటమీ ప్రభుత్వం వచ్చాక వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై కూటమి నాయకుల దాడులు ఎక్కువయ్యాయని వాటినుండి కాపాడుకునేందుకు కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ యాప్ ఉంటుందని జడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కె. సుధాకర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి డిజిటల్ బుక్ యాప్ క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం కక్షకటీ వైఎస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అలా ఇబ్బందులు పెట్టిన వారిని, అక్రమ కేసులు పెట్టిన దాడులు చేసిని వారి వివరాలను ప్రతి కార్యకర్త వారి మొబైల్ నందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఇందులో ఆన్లైన్ ద్వారా పొందుపర్చాలన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి కార్యకర్త ఈ యాప్ను వారి ఫోన్లలో ఇన్స్టాల్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు బాల ఎల్లయ్య, మారెన్న నియోజకవర్గ బూత్కమిటీ అధ్యక్షుడు పి. నాగలక్ష్మి రెడ్డి. నియోజకవర్గ ప్రచార కమిటీ అధక్షుడు రహంతుల్లా, వైఎస్సార్సీపీ మండల జోనల్ సెక్రటర్ మునిరంగ, క్రిష్టియన్ మైనార్టీ మండల అధ్యక్షుడు వరశు రాముడు, వైఎస్సార్సీపీ యూత్ విభాగం అధ్యక్షుడు లింగారెడ్డి, వైఎస్సార్సీపీ దివ్యాంగుల విభాగం మండల అధ్యక్షుడు వెంకటేష్, వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, వైస్ ఎంపీటీసీ శ్రీనివాస రెడ్డి. వైఎస్సార్సీపీ నాయకులు బాబురెడ్డి. అచ్చిరెడ్డి.సి. శ్రీనివాసులు యాదవ్, కొక్కెరంచ రవీంద్ర రెడ్డి, ఉస్మాన్ భాషా, రమేష్ బాబు ఎస్ రవీంద్రారెడ్డి, రామిరెడ్డి, క ృషా?, రమణయ్య, గుమ్మడాపురం శ్రీనివాసులు యాదవ్, మద్దిలేటి, వెంకటరెడ్డి, రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన విగ్రహ ప్రతిష్ట, మహోత్సవమును జయప్రదం చేయండి.

**పులివీడు గ్రామపెద్దలు మరియు ప్రజలు**



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 30 (నంది పత్రిక):** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం, పులివీడు గ్రామం నందు నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు 3 -10 - 2025 వ తేదీ శుక్రవారం నుండి 5-10-2025 ఆదివారం వరకు శ్రీ మద్గణపతి నందీశ్వర ధ్వజ శికర కలశ నూతన విగ్రహ ప్రతిష్ట కుంబాభిషేక మహెూత్సవములు జరుగులాగున పెద్దలు సుముహూర్తమును నిర?యించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం నుండి ఆదివారం సాయంత్రం వరకు వివిధ రకాల పూజా కార్యక్రమాలు,అన్నదానము, విగ్రహ ప్రతిష్ట జరుగును. ఈ సందరరేగా ప్రజలందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి భగవంతుని ఆశీర్వాదాన్ని పొందగలరని గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు కోరారు.

# గుజిరి...ట్రాఫిక్ కిరికిరి





**సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి**
**నాయకులు మారిన గుజిరి వారి తీరు మాత్రం మారడం లేదు**
**అధికారులు వెంటనే స్పందించాలి**

**ఆదోని ప్రతినిధి,సెప్టెంబర్ 30,నంది న్యూస్ :** ప్రభుత్వాలు మారిన ఎమ్మెల్యేలు మారిన గుజిరి వెళ్లే రహదారి మాత్రం ఏమాత్రం మారలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదేం గుజిరి మాకేంటి ఈ ట్రాఫిక్ కిరికిరి అంటూ చాలాసార్లు దీనిపై ఫిర్యాదుల అందిన అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోలేదని కాలనీవాసులు వాపోతున్నారు. నిత్యం తిక్క స్వామి దర్గా పక్క ఉన్న రోడ్డు నుండి ఆర్టీసీ బస్టాండ్ వెళ్లే రహదారి వరుకు నిత్యము వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయి. మరీ ముఖ్యంగా ఈ రహదారిలో ప్రధానమైన స్కూల్ కూడా వెళ్లే రహదారి కావడం విశేషం. గుజిరి వారు రోడ్డుపైన వ్యాపారాలు చేయడంతో రోజు ట్రాఫిక్ జామ్ అవుతుంది దీంతో ప్రజలు, వాహనం దారులు సైతం ఆ గుజిరి నుండి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని చెప్పవచ్చు. ఇది కాస్త సోషల్ మీడియాలో ఆ రహదారి వెళ్లే గుజిరి దగ్గర ట్రాఫిక్ జాం కావడంతో కొంతమంది ఫేస్బుక్ వేదికగా విమర్శలు సైతం గుప్పించారు. మరీ ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా ఆదోని ఎమ్మెల్యేకు ఆ రహదారి వైపు వెళ్లే వారి కష్టాలు ఫోటోలతో పాటు విషయాన్ని కూడా సోషల్ మీడియా వేదికగా తెలుపుతున్నారు. స్థానికంగా ఉన్న ప్రజలతోపాటు చాలామంది ఇప్పటికే అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన కూడా ఎలాంటి చర్య లేకపోవడం సర్వత్ర విమర్శలకు దారితీస్తుందని చెప్పవచ్చు. ఎంతమంది నాయకులు మారినా గుజిరి వారి తీరు మాత్రం అలాగే ఉందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆ గుజిరిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు. గతంలో మాదిరే అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకొని వదిలేస్తారా లేక శ్వాషిత పరిష్కారం చేస్తారో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వైసీపీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం



**శిరివెళ్ల :-(నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు అల్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం డిజిటల్ బుక్ యాప్ ను ఆవిష్కరించినట్లు నంద్యాల జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రముఖులు నాయకులు, కార్యకర్తలతో కలిసి బసాపురం అబ్దుల్ సలాం డిజిటల్ బుక్ యాప్ పోస్టర్ లనుఆవిష్కరించారు. ఈ సందరరేగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూడిజిటల్ బుక్' యాప్ వైసీపీ కార్యకర్తలకు నాయకులకు వివిధ పార్టీ శ్రేణులకు అన్యాయం దౌర్జన్యం దురాగతాలు ఎదురైనప్పుడు డిజిటల్ బుక్ యాప్ లో నమోదు చేస్తే తరువాత చట్ట పరిధిలో జరగాల్సిన చర్యల గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందన్నరు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నాయకులపై, కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రెడ్ బుక్కు దీటుగా డిజిటల్ బుక్ పని చేస్తుందన్నారు. డిజిటల్ బుక్ ద్వారా వైఎస్ జగన్ మరియు గంగుల కార్యకర్తలకు అండగా ఉంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు, దాడులు జరిగితే వాటి ఫొటోలు, దాడి జరిగిన సంఘటనలు డిజిటల్ బుక్లో అప్లోడ్ చేసి లోకేషన్ షేర్ చేయాలని అబ్దుల్ సలాం సూచించారు. కార్యక్రమంలో శిరివెళ్ల మేజర్ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్, బిసి నేత పసుల ప్రతాప్ పలువురు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పటిష్టమైన బంధోబస్త్ నేపధ్యంలో క్యూ లైన్స్ లను స్వయంగా పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్





**ఎస్.వి.రాజ శేఖర బాబు , జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శ**

**విజయవాడ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 30 నంది పత్రిక** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ లక్ష్మి శా అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లను చేయడం జరిగింది. మూలా నక్షత్రం సందరరేగా మరో 1400 మంది సిబ్బందితో 200 రోప్ పార్టీలను ఏర్పాటు చేసి భక్తులలో ఎక్కడా తొక్కిసలాట జరుగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి ధర్శనం అయ్యేవిధంగా బందోబస్త్ ను ముందు రోజు అర్ధ రాత్రి నుండి స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. దసరా మహెూత్సవాల నేపధ్యంలో మిగిలిన రోజులలో భవానీలు అధిక సంఖ్యలో అమ్మవారి ధర్శనం నిమిత్తం వస్తారన్న అంచనా మేర ఈ రోజు నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఇతర పోలీసు అధికారులతో కలిసి బస్ స్టాండ్, మున్సిపల్ కార్యలయం, సీతమ్మ వారిపాధాలు, వినాయక టెంపుల్ పరిసర ప్రాంతాలలోని హెూల్డింగ్ ఏరియా లను, క్యూ లైన్స్ లను నడుచుకుంటూ పరిశీలించి అదికారులకు తగు సూచనలు అంధించారు.నదీ ప్రవాహం ఎక్కువగా ఉన్నందున భక్తులు ఎవ్వరూ నదిలోనికి వెళ్లకుండా కేవలం జల్లు స్థానాలు వినియోగించే విధంగా బంధోబస్త్ ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. కేశఖండన శాల పరిసర ప్రాంతాలలో రద్దీ లేకుండా ఎప్పటికప్పుడు పంపించే విధంగా సిబ్బంది తగు సూచనలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హెూల్డింగ్ ఏరియాలలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నీ వసతులు అందుతున్నాయ లేదా ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అనే విషయాన్ని గమనించి వెంటనే సంబందిత అదికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , జిల్లా కలెక్టర్ లక్ష్మి శా , మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ , డి.సి.పి.లు కె.తిరుమలేశ్వర రెడ్డి ఎస్.వి.డి.ప్రసాద్ ఏ.డి.సి.పి. జి రామ క ృష? , సౌత్ ఏ.సి.పి. శ్రీ పావన్ కుమార్, రామచంద్ర రావు ఇతర శాఖల అదికారులు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# షాది ఖాన నిర్వహణ అస్తవ్యస్తం...!

**నేతల నిర్వాకం... వసతులు శూన్యం...!**



**వెలుగోడు, సెప్టెంబర్ 30 (నంది పత్రిక ):** వెలుగోడు పట్టణము లోని మైనారిటీ సోదరుల కోసం నిర్మించిన షాది ఖానా నిర్వహణ లేక అస్తవ్యస్థంగా మారింది. గతంలో ముస్లిం మైనారిటీల కోసం తెలుగుదేశం పార్టీ పాలన లోనే ఈ షాది ఖానా నిర్మాణానికి అంకురార్పణ చేశారు. ఐతే ప్రభుత్వాలు మారుతున్న పూర్తిస్థాయి లో నిర్మాణం జరగలేదు అరకొర వసతులతో నెట్టుకొస్తున్న మైనారిటీ సోదరుల అవసరమైన "వంట గదులు, లైట్లు, ఫ్యాన్ లతో పాటు తదితర మౌలిక వసతులు" కల్పించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితులు మెరుగు పరిచేందుకు ఎస్.డి.పి.ఐ వారు జిల్లా కలెక్టర్ ద ృష్టికి సమస్యలు తీసుకెళ్లిన కార్యరూపం దాల్చలేదు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం లో వారి అనుచరులకు షాది ఖాన నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. రాజకీయ నేతల నిర్వాకం తో షాది ఖాన ను వినయోగించుకొనేందుకు వసతులు కల్పించక పోవడం శోచనీయమని మైనారిటీ సోదరులు విమర్శిస్తున్నారు. నేతల ఆరంగేట్రం కంటే ముందు ముస్లిం అంజుమన్ కమిటి షాది ఖాన నిర్వహణ బాధ్యతలు చేశారు. షాది ఖానా వినియోగ దారుల నుంచి వచ్చే రుసుము తో అవసరమైన వసతులను కొంతమేర చేశారన్న భావన మైనారిటీలలో ఉంది. ఇటు రాజకీయ నాయకులు అటు జిల్లా యంత్రాంగం ఈ సమస్యను పరిష్కరించక పోవటం వల్ల శుభకార్యాలు నిర్వహించుకునేందుకు నానా తంటాలు పడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా నేతలు అధికారులు అలసత్వం వీడి మైనారిటీ సోదరులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి అంజుమన్ కమిటి నిర్వహణ లోకి తీసుకోవాలని పలువురు అభిప్రాయం పడుతున్నారు.

# అనారోగ్యముతో బాధపడుతున్న కళాకారున్ని ఆదుకోండి మహాప్రభు

**కాశినాయన, సెప్టెంబర్ 30 (నంది పత్రిక):** కడప జిల్లాకాశి నాయన మండలం నాయన పల్లి గ్రామంలో ఒక మారుమూల గ్రామం మున్నెల్లి గుర వయ్య, బాల చెన్నమ్మ దంపతులకు 6 మంది సంతానం వీరిలో మూడో వ్యక్తి చెక్క భజన గాన కోకిల నాయన పల్లి గురువు మున్నెల్లి ఓబులేసు గారు చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకొని మేకలకు, గొర్రెలకు పోతూ అడవి లలో పాటలు పాడుతూ 14 సంవత్సర వయసులోనే చెక్కభజన పై ఇష్టము తో తను ఒక పాట పాడితే కోకిలమ్మ గానం చేసినట్లే,తను నాట్యం చేస్తే నెమలి చేసినట్లు చాలా మధురంగా ఉంటుంది తన గానం తన సొంత నాయనపల్లి గ్రామంలో చిన్న వయసులో నే ఒక గురువు దగ్గర చెక్క భజన నేర్చుకోవడం జరిగింది మొదటి గురువు గా వరికుంట్ల,నాయనపల్లి రాయలసీమ జిల్లాల్లో నెల్లూరు , ప్రకాశం, గుంటూరు పలు జిల్లాలలో చెక్కభజన నేర్పించడం జరిగింది ఎంతో మందిని ఆయన చెక్క భజన శిష్యులు గా తయారు చేశారు బద్వేలు నియోజకవర్గం మాజీ మంత్రి స్వర్గీయులు బిజీ వేముల వీరారెడ్డి దగ్గర కూడా అవార్డు తీసుకోవడం జరిగింది ఎంతోమంది మంత్రులు, ఎమ్మెల్యేల దగ్గర చెక్క భజన అవార్డు తీసుకున్నారు కానీ ప్రభుత్వం గుర్తించబడినటువంటి ఇలాంటి కళాకారులకు అవార్డును కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని చెక్క భజన గాన కోకిల గురువు మున్నెల్లి ఓబులేసు గారు మంచి పేరు ప్రతిష్టలు పొందినటువంటి వ్యక్తికి ప్రభుత్వం గుర్తించి తగు న్యాయం చేయాలి కడప జిల్లా అంటే కళాకారులకు పుట్టిన నిలయం ఎంతోమంది మహానుభావులు కళాకారులు ,మేధావులు ఉన్నారు ఎక్కడో ఒక మారుమూల గ్రామంలో ఇప్పటికీ ఆ గ్రామంలోకి సరైనటువంటి బస్సు సౌకర్యాలు కూడా లేవు అలాటి గ్రామంలో చెక్క భజన కళాకారుడు గ్రామం నుండి ఉన్నత స్థాయికి రావడం అనేది కళామతల్లి ముద్దుబిడ్డ చెక్క భజన గాన కోకిల గురువు మున్నెల్లి ఓబులేసు గారు

గత మూడు సంవత్సరాల నుండి వింతైన వ్యాధితో బాధపడుతూ దాదాపుగా 14 లక్షల వరకు ఖర్చు అయినది తన ఫ్యామిలీ కష్టాలలో ఉన్నది చెక్క భజన గాన కోకిల నాయన పల్లి గురువు మున్నెల్లి ఓబులేసు గారు గత రెండు నెలల నుండి ఆరోగ్యం బాగా లేక ఒక ప్రైవేట్ హాస్పిటల్ రేణిగుంట కరకంబాడి అమర్ హాస్పిటల్ తను సొంత ఖర్చులతో చికిత్స తీసుకుంటున్నారు ప్రభుత్వము ఎలాంటి సహాయం కూడా లేదు చెక్క భజన కళాకారుడు కి ప్రభుత్వం సహాయం చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు, దసరా మహెూత్సవం, కనకదుర్గమ్మ మహెూత్సవం ,గోదావరి పుష్కరాలకు, ఇలా ఎన్నో చెక్క భజన ప్రోగ్రాం చేశారు ఇలాంటి వ్యక్తి కి ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి న్యాయం చేయాలని అధికారి పట్టి నాయకులు ఇలాంటి కళాకారులకు తగు న్యాయం చేస్తారని వారి కుటుంబంలో చదువుకున్న వారికి ఏదైనా ఉద్యోగ పరంగా న్యాయం చేస్తారని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను. దయవుంచి ప్రతి పేదలు మరియు కళాకారులు ఆయా ప్రభుత్వ అధికారులు ప్రజా నాయకులు స్పందించి వెంటనే ఆయనకు సహాయం చేయగలరని కుటుంబ సమేతంగా వేడుకుంటున్నారు. దయవుంచి పై ప్రభుత్వ అధికారులు ఉద్యోగస్తులు ఆయా ప్రతినిధులు అందరు కూడా ఈయనకు సహాయం చేయవలసిందిగా మనవి చేస్తున్నాం.



# శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవిని దర్శించుకున్న డోన్ ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల సెప్టెంబర్ 30 (నందిపత్రిక ).** దసరా పవిత్ర నవరాత్రుల సందరరేగా బేతంచర్ల పట్టణంలోని,శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి (అమ్మవారిశాల) ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మంగళవారం గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందరరేగా ఆలయ ప్రధానార్చకులు ఎమ్మెల్యే కు ప్రత్యేక ఆశీర్వ వచనాలు అందించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ నవరాత్రులు శక్తి ఆరాధనకు ప్రతీకలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యం, ఐశ్వర్యం, అభ్యున్నతి కలగాలని ఎమ్మెల్యే అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని ఉత్సాహంగా అమ్మవారిని దర్శించుకున్నారు.

# కరూర్ లో పర్యటించిన ఎంపీల బృందం.





## మనసు కలిచివేసింది - ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**ఏలూరు(/కరూర్, తమిళనాడు) చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 30: నంది పత్రిక** తమిళనాడు ?కరూర్ లో టీవీకే పార్టీ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటకు ఆ పార్టీతోపాటు, ప్రభుత్వ వైఫల్యం కూడా స్పష్టంగా కనపడుతోందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. తమిళనాడులోని కరూర్ లో టీవీకే పార్టీ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని 8 మంది సభ్యుల ఎన్డీఏ ఎంపీల బ ృందం పరిశీలించింది. ఈ బ ృందంలో సభ్యుడిగా ఉన్న ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అక్కడి నుంచే ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీ జాతీయ అధ్యక్షుని సూచనలమేరకు దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశామన్నారు. బాధితులను పరామర్శించినప్పుడు వారు చెప్పిన విషయాలు తమను ఎంతో ఆవేదనకు గురిచేశాయన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. మ ృతుల్లో మహిళలు, పిల్లలు, కొత్తగా పెళ్లైన జంటలు కూడా ఉండటం మనసును కలిచివేసిందన్నారు.ఎన్డీయే ఎంపీల బ ృందానికి కన్వీనర్ గా వ్యవహరించిన హేమమాలిని, బ ృందంలోని మరో సభ్యుడు బీజేపి ఎంపీ అనురాగ్ ఠాకూర్ విలేఖరులతో మాట్లాడుతూ.. టీవీకే పార్టీ నేతలు ర్యాలీ నిర్వహణ సరిగా చేయలేకపోయారని, ప్రభుత్వ, పోలీసు వ్యవస్థ వైఫల్యం కూడా స్పష్టంగా కనపడుతోందన్నారు. నివేదిక తయారు చేసి బీజేపీ జాతీయ అధ్యక్షునికి అందజేస్తామని ఎంపీల బ ృందానికి కన్వీనర్ గా వ్యవహరిస్తున్న హేమా మాలిని తెలిపారు. అంతకుముందు ఎంపీల బ ృందానికి కోయంబత్తూర్ ఎయిర్పోర్టులో తమిళనాడు బీజేపీ చీఫ్ నైనార్ నాగేంద్రన్, మాజీ అధ్యక్షుడు అన్నామలై సాదర స్వాగతం పలికారు. ముందుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఎన్డీయే ఎంపీల బ ృందం, అక్కడినుంచి కరూర్ లో ర్యాలీ జరిగిన ప్రదేశానికి వెళ్లి స్థానికులతో మాట్లాడి దుర్ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాలుగు బ ృందాలుగా విడిపోయిన ఎంపీల బ ృందం తొక్కిసలాటలో మ ృతి చెందిన ప్రతి ఒక్కరి ఇళ్లకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శోకసముద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, న్యాయం జరిగేట్లు చూస్తామని హామీ ఇచ్చారు. కరూర్ పరిశీలనకు వెళ్ళిన ఎన్డీయే ఎంపీల బ ృందంలో కన్వీనర్ హేమా మాలినితో పాటు, బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, తేజస్వి సూర్య, బ్రజ్ లాల్, అప్రజిత సారంగి, రేఖా శర్మ, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు నైనార్ నాగేంద్రన్ మరియు బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు అన్నామలై ఇతర ముఖ్య నేతలు పాల్గొనడం జరిగింది.





## మహిషాసుర మర్ధిని రూపంలో విశేష దర్శనం ఇచ్చిన వాసవీ మాత



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 30 (నంది పత్రిక):** స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు మహిషాసుర మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ విశేష అలంకారాన్ని తిలకించేందుకు రుద్రవరం నుంచే కాక, పరిసర ప్రాంతాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు, ఆర్యవైశ్యులు తరలివచ్చారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు ధరించే శక్తివంతమైన రూపాల్లో మహిషాసుర మర్ధిని ఒకటి. ఈ రూపంలో దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించి లోకానికి శాంతిని కలిగించింది. ఈ రూపం అహంకారం, అజ్ఞానం వంటి దుష్ట శక్తులపై సత్యం, ధర్మం సాధించిన విజయాన్ని, దుర్గాదేవి అనంతమైన శౌర్య పరాక్రమాలను తెలియజేస్తుంది. ఈ రూపంలో అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా భక్తులకు కష్టాల నుండి విముక్తి, విజయాలు లభిస్తాయని నమ్మకం. ఈ రోజు అమ్మవారి సేవలో పూజాదాతలుగా చోళవేటి సూర్యనారాయణ, రామచంద్రయ్య, సుబ్బారావు, సురేష్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ వేడుకలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ చోళవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ళ నరసింహయ్య, కార్యదర్శి పాలూరు సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని, ఆమె ఆశీస్సులు పొందిన భక్తులందరికీ దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## దుర్గాదేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల.



**బేతంచెర్ల సెప్టెంబరు 30 ( నంది పత్రిక )** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహానికి సేవా కమిటీ ఆహ్వానం మేరకు బేతంచెర్ల మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్లనాగయ్య ఆధ్వర్యంలో డోన్ నియోజక వర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పట్టు వస్త్రాలను దుర్గాదేవి కి మంగళవారం సమర్పించారు. అనంతరం ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మంగళహారతులు అమ్మ ఆశీస్సులు ఎమ్మెల్యే కోట్ల కుటుంబం పై ఆశీర్వాదం ఉండాలని పూజారి కోరారు. ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ దుర్గాదేవి శరన్నవరాత్రులు జరుపుకోవడం హిందూ సాంప్రదాయమని, ప్రతి ఒక్కరు దుర్గామాతకు భక్తిశ్రద్ధలతో పూజలు పునస్కారలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందమని, ఆ దుర్గాదేవి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.దుర్గాదేవికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కోట్ల అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్లా నాగయ్య , ఎరుకల చెరువు శివ , కృషా? వర్ధన్ రెడ్డి , అరగేల లక్ష్మీ రంగయ్య , కొమ్మూరు మహేష్ , అరిగెల రాధాకృష? , ఆవుల దొడ్డి మద్దిలేటి , లొడ్డ రామ మద్దయ్య ,వారాల రాముడు , నల్లాడ్డి , వలంపాడు వెంకటేశ్వర్లు , ఎర్రి గాల్ల చంద్ర శేఖర్ , పొట్టల శివ నారాయణ , నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి లోడ్డ శేఖర్ , బుజ్జి నాయుడు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.



# అమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి



### ఉన్నదాంట్లో దానగుణం ప్రతి ఒక్కరికి ఉండాలి

### బైచిగేరి అంబా భవాని దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్

**ఆదోని ప్రతినిధి,సెప్టెంబర్ 30, నంది న్యూస్:** దుర్గమ్మ తల్లి అదేవిధంగా అంబ భవాని తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బైచిగేరి గ్రామంలో వెలిసిన శ్రీ అంబా భవాని దేవాలయంలో దుర్గాష్టమి సందర్భంగా ప్రకాష్ జైన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామంలో వెలిసిన గంగాభవాని దేవాలయంలో ప్రకాష్ జైన్ పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ప్రకాష్ జైన్ ను సన్మానం చేశారు. ప్రకాష్ జైన్ తో పాటు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బసవన్న గౌడ్,మలేకర్ శ్రీనివాసులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం ప్రకాష్ జైన్ మాట్లాడుతూ ప్రతి ఏడాది కూడా తాము బైచిగేరి గ్రామంలో వెలిసిన అంబ భవాని దేవాలయం లో దుర్గాష్టమి సందర్భంగా ఉచిత అన్నదాన



కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నామని వారు తెలిపారు. తాను గత 45 సంవత్సరాల నుండి అమ్మవారికి సేవ చేసుకుంటూ వస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా తనకు తోచిన సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నానన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు కూడా ఉన్నదాంట్లో కొంత సహాయం చేసే గుణం ప్రతి ఒక్కరికి ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## దుర్గాదేవిగా భక్తులకు అమ్మవారు దర్శనం



**కొత్తపల్లి - నంది పత్రిక :** దసర ఉత్సవాల్లో భాగంగా దేవి శరన్నవరాత్రి వేడుకల్లో తొమ్మిదవ రోజు మంగళవారం నాడు కొలనుభారతి దేవి అమ్మవారు భక్తులకు దుర్గాదేవిగా దర్శమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసశర్మ సరస్వతి దేవి అమ్మవారిని పట్టువస్త్రాలు, పూలమాలలు, నిమ్మకాయాలతో హారం, త్రీశూలంతో దుర్గాదేవి అలంకారంలో అలంకరించారు. అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, మంగళహారతి, తీర్థ ప్రసాదాలు నిర్వహించారు భక్తులు దుర్గాదేవి దీవించు తల్లి అంటూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసుకున్నారు

# మారుమూల గ్రామాలకు బస్ సౌఖర్యం కల్పించిన డోన్ ఎంఎల్ఏ కోట్ల.

**బేతంచెర్ల సెప్టెంబర్ 30 (నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని మారుమూల గ్రామాలైన హుస్సేనాపురం, తవిసికొండగ్రామాలకు గత 20 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం అందుబాటులో లేదు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రారంభించింది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గౌరవనీయులు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తవిసికొండ, హుస్సేనాపురం గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ ఊర్లకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి, బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు మంగళవారం నుంచి బనగానపల్లె నుండి బేతంచెర్ల, రంగాపురం, గుటుపల్లె మీదుగా హుస్సేనాపురం, తవిసికొండ గ్రామాలకు బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ,గత వైసీపీ ప్రభుత్వం కాలంలో బస్సు సౌకర్యం కల్పించాలని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, మన డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ద ృష్టికి సమస్యను తీసుకెళ్లగానే వెంటనే పరిష్కారం చూపడంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కోట్లకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.



## విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారం



**కర్నూలు నంది పత్రిక....** ఆంధ్రప్రదేశ్ అమరావతి మంగళగిరి యస్ ఆర్ కానవన్షన్ హాల్ నందు విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివ ృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ లు పదనాలుగు మంది ప్రమాణ స్వీకార కార్యమం చేర్మెన్ కుప్పం రాజశేఖర్ సమక్షంలో చేపట్టారు నాగురూ రాఘవేంద్ర మాట్లాడుతూ నాకు ఈ భాద్యతలను తోడ్పాటు అందించిన పి వి యన్ మాధవ్ నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కూటమి నాయకులకు క ృతజ్ఞతలు తెలుపుతూ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివ ృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ లందరం ఈసంస్థను ఏంతో ఉన్నత స్థితికి తీసుకెళ్తామని విద్యార్థుల సమస్యలను వెంటనే తీర్చుతామణి అన్నారు .మరొక డైరెక్టర్ సుహాసిని వున్నారు కర్నూలు జిల్లా ఆదోని యమ్ యల్ ఏ పార్థసారథి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయశ్రీ బిజెపి నాయకులు వేల్పుల గోపాల్, కోటియాదవ్ ,మంజునాథ్ ,బెస్తఈరన్న, విజయ్ ,అలీఖాన్ ,వేముల శివప్రసాద్ ,క ృష?రెడ్డి ,కశినాద్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ

## వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి అందజేత





**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 30. (నంది పత్రిక ):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద, బడుగు, బలహీలన వర్గాల ప్రజలు మెడికల్ విద్యను దూరం చేసేందుకు చేస్తున్న కుటిల రాజకీయ కుట్రలో భాగంగా మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకుంటున్న నిర?యాన్ని వ్యతిరేకిస్తున్నామని నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ విభాగం నేతలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నంద్యాల పట్టణం బొమ్మల సత్రం కూడలిలో ఏర్పాటు చేయడిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నట్లు తెలియజేస్తూ చంద్రబాబు నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని మంచి మనస్సు ప్రసాదించాలని కోరుతూ వినతి ప్రతం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యోబు, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, నంద్యాల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, బనగానపల్లె ఎస్సీ సెల్ అధ్యక్షుడు సత్యం, డోన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, శ్రీశైలం అధ్యక్షుడు జయపాల్, ఆళగడ్డ అధ్యక్షుడు వెంకటన్న, నందికోట్కూరు అధ్యక్షుడు పుల్లయ్య, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మునయ్య, మాణిక్యం రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నేతలు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర?యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలకు మెడికల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి తొలిదశలో 5మెడికల్ కళాశాలలను ప్రారంభించడం జరిగిందని, అలాగే 2మెడికల్ కళాశాలను పూర్తి చేశారని, ఇంకా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. అయితే నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాల్సింది పోయి రాష్ట్ర ముఖ్యమంత్రి దురుద్దేశంతో కుటిల బుద్ధితో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం సరికాదన్నారు. పేదలకు ఇంగ్లీష్ విద్య అందకూడదని నాడు కుట్రలు పన్నాడని, నేడు మెడికల్ విద్య అందకుండా చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర?యాన్ని భేషరతుగా వెన్నక్కి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేద, బడుగు బలహీన వార్తలకు అండగా నిలబడతామని తెలిపారు.

# మేజర్ పంచాయితీలో అభివృద్ధి శూన్యం

### - ధ్వజమెత్తిన జనసేన శీలంశెట్టి లక్ష్మయ్య



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 30 (నంది పత్రిక):** మేజర్ పంచాయితీలో సమస్యలు గుట్టలు గుట్టలుగా వున్నాయని, సాధారణ కనీస అవసరాలకు కూడా ప్రజలు నోచుకోవడం లేదని జనసేన మండల నాయకుడు శీలం శెట్టి లక్ష్మయ్య మంగళవారం పోరుమామిళ్ల మేజర్ పంచాయితీపై ధ్వజమెత్తాడు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ.. పంచాయితీలోని అనేక సమస్యలను ప్రజలు మాద ృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. రోడ్ల పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉందని, సర్పంచ్ పదవీ కాలం కూడా ముగిసే సమయం దగ్గరకు వచ్చిందని అయినా పంచాయితీ అభివృద్ధి మాత్రం శూన్యం అని అన్నారు. ప్రజలకు సాధారణ సమస్యలు కూడా తీరడంలేదని, చెత్త సేకరణ, కాలువలు శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం లాంటి చిన్న చిన్న పనుల కోసం కూడా ప్రజలు ముఖం వాచిపోయేలా ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపుడో వారికి ఇష్టమైనపుడు చెత్త వ్యాను వీధుల్లోకి పంపిస్తుంటారని, డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకొన్న పాపానా పోవడం లేదని లక్షుమయ్య అన్నారు. పంచాయితీలోని వీధుల్లో చాలా చోట్ల రోడ్ల పరిస్థితి దరిద్రంగా, దారుణంగా ఉందని, చినుకు పడితే ప్రజలు రోడ్ల మీద తిరుగలేక దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా సచివాలయం 2 నుంచి రామాయిపల్లి వెళ్లే రోడ్డు కిలోమీటర్ వరకు దాదాపు పదిహేను సంవత్సరాల నుంచి దుభరే పరిస్థితిని ఎదుర్కొంటోందని, ఈ రోడ్డును వైసీపి హయాంలో పట్టించుకోలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో వున్నా కూడా ఈ రోడ్డు అభివృద్ధి వైపు చూడడం లేదని లక్ష్మయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయితీకి నిధుల కొరత లేదని, సమృద్ధిగా వస్తున్నాయని అయినా అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు. కేవలం రోడ్ల నిర్మాణం కోసమే ప్రతి సంవత్సరం కోటి రూపాయలు నిధులు పంచాయితీకి వస్తాయని, ఇంకా 15 ఫైనాన్స్ అని సంవత్సరానికి అది ఒక కోటి రూపాయలు వస్తాయని, బిల్డింగ్ అప్రూవల్స్ అని, మనం కట్టే టాక్స్ లు అని రకరకాలుగా నిధులు చేకూరుతుంటాయని, అంతే కాకుండా ఎమ్ పి నిధులు, ఎమ్ ఎల్ ఏ నిధులు అంటూ రక రకాలుగా తెస్తుంటారని ఇవన్నీ ఎటు మళ్లుతున్నాయని, ఏమై పోతున్నాయని నిలదీశారు. ఇది ప్రజా దోపిడీ అని అన్నారు. సర్పంచ్, ఈఓ ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు. పంచాయితీ రాజ్ వ్యవస్థ మా నాయకుడు పవన్ కళ్యాణ్ ఆధీనంలో ఉందని, మా నాయకుడికి చెడ్డ పేరు రానివ్వమని, సమస్యను పవన్ కళ్యాణ్ వద్దకు చేరుస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దృష్టికి కూడా తీసుకెళ్తామని అంటున్నారు లక్ష్మయ్య. వెంటనే పంచాయితీలోని రోడ్లన్నీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీవీ ప్రజా ప్రతినిధులను గౌరవించడం తెలుసుకోవాలి:-ఎంపీపీ కేసన్న



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 30,(నంది పత్రిక)** ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులను గౌరవించడం తెలుసుకోవాలని,అసభ్య పదజాలం ఎమ్మెల్యే స్థాయి వ్యక్తికి తగదు అని వైసీపీ ఎంపీపీ కేసన్న,అన్నారు.మంగళవారం ఎమ్మిగనూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్యే మల్కాపురం పర్యటనలో ఆ గ్రామ సర్పంచ్ పై అసభ్య పదజాలంతో ప్రజా ప్రతినిధులు అయినటువంటి సర్పంచులను ఆ గౌరవ పరుస్తూ మాట్లాడారని ఇది ఎమ్మెల్యే స్థాయి వ్యక్తికి తగదు అని అన్నారు.ఆయన కూడా ఒక ప్రజా ప్రతినిధి కాబట్టి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులను గౌరవించాలని అన్నారు. మల్కాపురం గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగలేదు అని మీకు అనిపిస్తే మీరు ఏమి అభివృద్ధి చేశారు చూపించి మమ్మల్ని అభివృద్ధి చేయలేదని విమర్శించవచ్చు అని అన్నారు.అంతేగాని సర్పంచులను అగౌరపరుస్తూ అసభ్య పదజాలంతో సంబోధించడం తగదు అని అన్నారు.మా ప్రభుత్వ హాయంలో సచివాలయలు,రైతు భరోసా కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సిసి రోడ్లు తోపాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని అన్నారు. మా మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అభివృద్ధి చేయలేదు అని మీరు అంటున్నారు.బహిరంగ చర్చకు మీరు రండి మేము వస్తాము చర్చించుకుందాం.ఏ ప్రభుత్వంలో ఎవరు ఎంత అభివృద్ధి చేశారు ప్రజలకు తెలుస్తుంది అని అన్నారు.ఏ సభలో చూసిన కీర్తిశేషులు బివి మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి గురించి మాట్లాడడం తప్ప మీరు ఎమ్మెల్యే అయిన తర్వాత ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని అన్నారు.ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత మీరు కడిమెట్ల గ్రామా పర్యటనకు వచ్చినప్పుడు ప్రతి ఇంటికి త్రాగు నీరు కొళాయి అందించిన తర్వాతే మళ్లీ కడిమెట్ల గ్రామానికి వస్తానని అన్నారు.కానీ గ్రామానికి ఇచ్చిన హామీని గాలికి వదిలేసి వెళ్ళిపోయారు అని అన్నారు.ఇలా మండలంలో,నియోజకవర్గంలో చాలా గ్రామాలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాత అభివృద్ధి గురించి మాట్లాడాలి అని అన్నారు.నియోజకవర్గంలో తెలుగుదేశం సర్పంచులు కూడా ఉన్నారు కాబట్టి సర్పంచ్ యొక్క కష్టాలు,గ్రామాలకు వచ్చే నిధులు ఎంత వస్తుంది ఖర్చులు ఎలా ఉంటాయని మీ సర్పంచులను అడిగి తెలుసుకోవాలని అన్నారు.ఇక ముందు ప్రజా ప్రతినిధులను గౌరవించడం తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కోటికల్లు లక్ష్మన్న,కడివిల్ల రంగస్వామి, మల్కాపురం దేవేంద్ర గౌడ్, దేవి బెట్ట వెంకట్రాంరెడ్డి,కలుగొట్ల అబ్రహం ,పెసల్దిన్నె దేవమ్మ, గుడికల్లు భాస్కర్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి.



**నందికొట్కూరు సెప్టెంబర్ 30(నంది పత్రిక)** విజయదశమి పర్వదినం సందర్భంగా నందికొట్కూరు పట్టణంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు.ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు రోడ్డులోని జమ్మి చెట్టు దగ్గర శమీ వృక్ష దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ, ధర్మంపై అధర్మంపై విజయాన్ని సూచించే ఈ పర్వదినం ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూర్చాలని ఆకాంక్షించారు.

## గోనెగండ్ల మండలంలో ఎమ్మెల్యే బీవీ పర్యటన



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 30,(నంది పత్రిక)** ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఆయన శ్రీశ్రీ బడేసాహెబ్ తాత దర్గాను దర్శించుకున్నారు.అనంతరం గ్రామస్థులతో సమావేశం నిర్వహించి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు.డ్రైనేజీ వ్యవస్థ,పారిశుద్ధ్య నిర్వహణ,సీసీ రోడ్లు వంటి మౌలిక వసతులు మెరుగుపర్చడంతో పాటు ఊరి చెరువు నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పంట పొలాల్లో పత్తి పంటను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.టీడీపీ కార్యకర్తలతో సమావేశమై పార్టీ,ప్రభుత్వ కార్యక్ర మాలపై దిశానిర్దేశంచేశారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గొర్రెలు, కాపరి మృతి చెందడం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక...** ఉలిందకొండ హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో 33 గొర్రెలతో పాటు కల్లూరు మండలం బస్తిపాడు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కురువ ఎల్ల రాముడు మృతి చెందడం పై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. ఉలిందకొండ హైవే లో గొర్రెలను దాటిస్తుండగా కారు ఢీ కొన్న ప్రమాదంలో గొర్రెలు, కాపరి మృతి చెందడం బాధాకరమన్నారు... ఈ ఘటన ను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మృతి చెందిన గొర్రెలకి నష్ట పరిహారం ఇప్పించడంతో పాటు, కురువ ఎల్ల రాముడు కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆధుకుంటామని ఆయన తెలిపారు...

## ఘనంగా అమ్మవారి శాలలో దుర్గాష్టమి



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 30 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి రోజుకు ఒక అలంకారం చొప్పున నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి దుర్గాష్టమి సందర్భంగా దున్నపోతు వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిషి అనే రాక్షసుడిని మహిషాసుర మర్దనిగా అమ్మవారు సంహరించిన రోజు అయిన దుర్గాష్టమిని ఈ ప్రాంతంలో ఘనంగా జరుపుకుంటారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జంబులా పరమేశ్వరి దేవికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కోట్ల



**బేతంచెర్ల సెప్టెంబరు 30 ( నందిపత్రిక )** బేతంచర్ల మండలం గూటు పల్లె దగ్గరి హుస్సేనాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ 40వ రోజు దేవస్థాన మహోత్సవం కార్యక్రమంహుసేనాపురం గ్రామంలో, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించడం జరిగింది. గ్రామ టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు, బేతంచెర్ల మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని, శ్రీ శ్రీ శ్రీ జంబులా పరమేశ్వరి దేవికి ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆయన వెంట టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పూజలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి , వెంకట రాముడు , నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి లొడ్డ శేఖర్ , వారాల రాముడు ,లొడ్డ రామమద్దయ్య , గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై మధుసూదన్



**ప్యాపిలి, సెప్టెంబర్ 30:** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్యాపిలి ఎస్సై మధుసూదన్ సూచించారు. వర్షాల ప్రభావంతో పాత ఇళ్లు, బలహీన గోడలు కూలిపోవచ్చని హెచ్చరిస్తూ, ఇలాంటి ఇళ్లలో నివసిస్తున్న వారు తాత్కాలికంగా సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. అలాగే గ్రామాల్లో వాగులు, వంకలు, కాలువలు పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందున ఎవ్వరూ వాటిని దాటే ప్రయత్నం చేయరాదని, ప్రమాద సూచనలు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై మధుసూదన్ విజ్ఞప్తి చేశారు. "ప్రజల ప్రాణాలు మించినవి ఏవీ కావని,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, పోలీసు శాఖ సూచనలను పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై మధుసూదన్ తెలిపారు.

## మహా దుర్గమ్మ గా అమ్మవారు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



**బనగానపల్లె సెప్టెంబర్ 30 నందిపత్రిక** శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగం గా 9వ రోజు అమ్మవారు మహదుర్గ అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. **అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు** మహా దుర్గమ్మ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు దుర్గమ్మను బనగానపల్లెకు చెందిన ప్రముఖులు దర్శించుకున్నారు.పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, గ్రామీణ సీఐ మంజునాథరెడ్డి మంగళవారం అమ్మవారు దుర్గమ్మను దర్శించుకున్నారు.అక్కడి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పీవి కుమార్ రెడ్డి ఈవో శ్రీనివాసరెడ్డి బీసీ రాజారెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు వారికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.సాయంత్రం అమ్మవారికి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో నందవరం గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## బేతంచెర్ల మండల పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.. సిఐ.



**బేతంచెర్ల సెప్టెంబర్ 30 (నందిపత్రిక ).** బేతంచెర్ల మండల పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బేతంచెర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వర్షాల కారణంగా పాత ఇళ్లు, బలహీనమైన గోడలు కూలిపోయే అవకాశం ఉండడంతో,అటువంటి ఇళ్లలో నివసిస్తున్న వారు తగు జాగ్రత్తలు తీసుకుని, తాత్కాలికంగా సురక్షిత ప్రదేశాలకు వెళ్లవలసిందిగా సూచించారు.అలాగే గ్రామాల్లో వాగులు,వంకలు,కాలువలు పొంగి పొర్లే ప్రమాదం ఉన్నందువల్ల,ఎవ్వరూ వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని తెలిపారు. ఎక్కడైనా నీరు ముంచెత్తే పరిస్థితులు లేదా ప్రమాద సూచనలు కనబడితే వెంటనే పోలీసు శాఖకు సమాచారం అందించి, రక్షణ చర్యలు తీసుకునేలా సహకరించ వలసిందిగా కోరారు. మరియు ప్రజల ప్రాణాలు మించినవి ఏవి లేవు, కావు కాబట్టి, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, పోలీసుల సూచనలకు అనుగుణంగా సహకరించ వలసిందిగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియ జేశారు.

## గుడికల్ మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే బివి పరామర్శ.



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 30,(నంది పత్రిక)** ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామంలో భారీ వర్షానికి ఇంటి పైకప్పు కూలి చనిపోయిన ఒకే కుటుంబానికి చెందిన తండ్రి,కొడుకులు లక్ష్మీకాంత్ (70),నాగరాజు(50)ల భౌతికకాయాలను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నివాళు లర్పించారు.అలాగే తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి ఆర్థికసాయం అందించారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని,ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కాటసాని జయమ్మ





**బనగానపల్లె సెప్టెంబర్ 30నందిపత్రిక** బనగానపల్లె పట్టణం మంగళవారం పేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు సందర్భంగా మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆమెకు స్వాగతం పలికి ఆమె చే అమ్మవారికి పూజాకార్యక్రమాలు చేయించారు.

## అక్టోబర్ 1వ తేదీన 2 లక్షల 60 వేల 765 మంది పెన్షన్ దార్లకు 114. 14 కోట్ల రూపాయలు పెన్షన్ల పంపిణీ

### 1వ తేదీన తీసుకొని వారికి 3వ తేదీన పంపిణీ- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి




**ఏలూరు చీఫ్ బ్యూరో, సెప్టెంబర్, 30 :నంది పత్రిక** జిల్లాలో అక్టోబర్,1వ తేదీన సామజిక పెన్షన్ల పంపిణీ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. జిల్లావ్యాప్తంగా 2 లక్షల 60 వేల 765 మంది పెన్షన్ దార్లకు 114. 14 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 1వ తేదీనే నూరు శాతం పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని, అనివార్య కారణాలచేత 1వ తేదీన తీసుకొని వారికి 3వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 5175 మంది సచివాలయ మరియు ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ పొందేవారికి వారి సంబంధిత ఇళ్లల్లో అందుబాటులో ఉండాలని ముందుగానే సమాచారం అందించడం జరిగిందని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.

## తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే.

### నియోజకవర్గ ప్రజలకు తిరుమలేశుని చల్లని దీవెనలు కలగాలని కోరుకున్న... గిత్త.



**జూపాడుబంగ్లా , సెప్టెంబర్ :30:( నంది పత్రిక):** శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య దంపతులు కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రైతులు వ్యవసాయ కూలీలు తో పాటు అన్ని వర్గాల ప్రజలపై తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అందరూ సుఖశాంతులతో ప్రశాంత జీవనం కొనసాగించాలని ఆ ఏడుకొండలవాడిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం.



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 30నంది పత్రిక**ఆళ్లగడ్డ విశ్వరూప నగర్ శ్రీ శ్రీ శ్రీ కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్ర చారిని ఆలయ కమిటీ సభ్యులు దసరా ఉత్సవాల సందర్భంగా గత కొన్ని సంవత్సరాల నుండి వస్తున్న సాంప్రదాయము దుర్గాష్టమి నాడు అధ్యక్షుడుని సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం నాడు సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## దుర్గాష్టమి సందర్భంగా శ్రీ చక్ర పూజలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 30 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ కాళికామాత ఆలయంలో మంగళవారం దుర్గాష్టమి పర్వ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుర్గాష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ కాళికామాతకు అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని అమ్మవారి శ్రీ చక్రానికి భక్తుల చేత ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.



**ఇబ్రహీంపట్నం,చీఫ్ బ్యూరో 30.నంది పత్రిక** నూతన వధూవరులను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాద్ ఆశీర్వదించారు. కొండపల్లి మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ పులి అరుణకుమారి కుమార్తె రాజీవిని రసజ్ఞ, సిద్ధు వివాహ రిసెప్షన్ ఇబ్రహీంపట్నంలోని ఎం.వి.ఆర్ కళ్యాణమండపంలో మంగళవారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాదు, కూటమి నేతలు నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## బలిజల హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమిద్దాం శెట్టి విజయ్ కుమార్



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 30 నంది పత్రిక** బలిజల హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమిద్దామని అహోబిలం శ్రీక ృష?దేవరాయ బలిజ కాపు తెలగ సత్రం అధ్యక్షులు శెట్టి విజయకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దొమ్మరి కులస్తులను గిరి బలిజగా పేరును మారుస్తూ జీవో జారీ చేయడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. గిరి బలిజ అని తమ కులం పేరును వాడుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. బలిజలకు వ్యతిరేకంగా జారీచేసిన జీవో నెంబర్ 5 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 1 న నంద్యాల లోని ప్రథమ నందీశ్వరస్వామి కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు బలిజల ఆత్మీయ సమావేశ%శీ% ఏర్పాటు చేశామని ఈ సమావేశానికి బలిజ సంఘీయులు తరలి రావాలని పిలుపునిచ్చారు.పార్టీలకు అతీతంగా జిల్లా వ్యాప్తంగా సమావేశానికి తరలివచ్చి బలిజల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం అనంతర%శీ% ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందజేస్తామన్నారు. మరిన్ని సమాచారం మేరకు 9959410993 నెంబర్ను సంప్రదించాలన్నారు.

## భారత రాజ్యాంగంలో లౌకిక సామ్యవాద పదాలను తొలగిస్తే సహించం

### బీసీ ఎస్సీ ఎస్టీ బుద్ధిస్ట్, క్రైస్తవ ముస్లిం మైనార్టీ సంఘాల డిమాండ్.

### విజయవాడలో ధర్నా చౌక్ లో జరుగు నిరసనను జయప్రదం చేయాలని పిలుపు



**బనగానపల్లె సెప్టెంబర్ 30నందిపత్రిక** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటూ బిసి ఎస్సి ఎస్టి బుద్దిస్ట్ క్రైస్తవ ముస్లిం మైనార్టీ సంఘాలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ పీఠికలోని లౌకిక సామ్యవాద పదాలను తొలగిస్తే సహించమంటూ మంగళవారం కోయిలకుంట్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహము ఎదుట నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు కరీం భాష మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ లు కలిసి రాజ్యాంగ పీఠికలోని లౌకిక సామ్యవాద పదాలను తొలగించ లని గత 15 సంవత్సరాల నుండి కుట్ర చేస్తుందని ఈ కుట్రను తిప్పి కొట్టడంలో మా వంతు పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అనంతరం ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నంద్యాల జిల్లా అధ్యక్షులు రెడ్డి పల్లె ఓబయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ఆర్ఎస్ఎస్ పాలన మొదలైనప్పటినుండి బిజెపి పాలిత రాష్ట్రాలలో ముస్లిం క్రైస్తవులను ఊచకోత కోసిందని అందుకు ఉదాహరణ గోద్రా సంఘటన ఒకటైతే మణిపూర్ రాష్ట్రంలో జరిగిన దహనకాండయని తెలిపారు. ఈ విధంగా మైనార్టీ మతాలను నామరూపం లేకుండా చేసేందుకు రాజ్యాంగ పీఠిక లోని లౌకిక సామ్యవాద పదాలను తొలగించేందుకు బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తుందని తెలిపారు. ఈ పదాలను తొలగిస్తే బీసీ ఎస్సీ ఎస్టీ బుద్దిస్ట్ క్రైస్తవ మైనార్టీ సంఘాలు చూస్తూ ఊరుకోమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్తాయని ఆయన అన్నారు. అనంతరం కడియం సాంబశివుడు న్యాయవాది మాట్లాడుతూ బహుజనులకు అంబేద్కర్ బాటలో పయనించి రాజ్యాధికార కాంక్షను రగిలించి రాజ్యాధికారాన్ని రుచి చూపించిన కాన్షీరామ్ వర్ధంతి రోజున 9 10 2025న విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగే నిరసనను జయప్రదం చేయవలసిందిగా బిసి ఎస్సి ఎస్టి బుద్ధిష్ట్ క్రైస్తవ ముస్లిం మైనార్టీ సంఘాలను ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కోకిల ప్రసాదు కుందు పోరాట సమితి నాయకులు అప్పపోగు వెంకటసుబ్బయ్య హోలీయ దాసరి సంఘం నాయకులు ఎం నరసింహులు నాగయ్య దూదేకుల దస్తగిరి వెంకటేశ్వర్లు మరియు కోవెలకుంట్ల యువ సమైక్య నాయకులు సుబ్బారెడ్డి పాల్గొని కార్యక్రమంలో జయప్రదం చేయడం జరిగింది.

## వైభవంగా దుర్గాష్టమి వేడుకలు





**మహానంది సెప్టెంబర్ 30 (నంది పత్రిక):–** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో 9వ రోజు దుర్గాష్టమి సందర్భంగా శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారికి అభిషేకార్చనలు,కుంకుమార్చన పూజలు,ప్రత్యేక అలంకార పూజలు నిర్వహించారు.అనంతరం సాయంత్రం మహా మంగళహారతులు,పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు.మరియు బుక్కాపురం గ్రామంలో దుర్గాష్టమి సందర్భంగా శివాలయం,సచివాలయం ఆవరణలో కొలువైన దుర్గా మాతలకు ప్రజల విశేష పూజలు,ప్రత్యేక అలంకార,హారతి పూజలు వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శించుకున్నారు.

## పాలతో అరటి పండు తినడం మంచిదేనా..?

**మంత్రాలయం సెప్టెంబరు30 (నందిదినపత్రిక ప్రతినిధి)** పాలలో అరటి పండు కలిపి తినటం మంచిదేనా....? ఈకలయిక మంచిదా కాదా? అనే దానిపై చాలా చర్చలు జరుగుతున్నాయి. కొందరు పాలతో అరటి పండు తినడం వల్ల జీర? సమస్యలువస్తాయని నమ్మితే మరికొందరు ఇది ఆరోగ్యానికి చాలా మంచిది అని నమ్ముతారు. ప్రయోజనాలు:– పోషకాల శోషణను పెంచుతుంది, అరటి పండులో పొటాషియం మరియు మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి, ఇవి పాలలోని కాల్షియం శోషణను పెంచడంలో సహాయపడతాయిశక్తిని పెంచుతుంది. అరటి పండులో సహజ చక్కెర మరియు పాలు ప్రోటీన్‌కు మంచిమూలం, ఇవి శక్తి స్థాయిలను పెంచడంలో తోడ్పడతాయి.జీర?క్రియను మెరుగుపరుస్తుంది. పాలలో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది, ఇది జీర?క్రియను మెరుగు పరచడం లోసహాయపడు తుంది.నిద్రను మెరుగుపరుస్తుంది. అరటి పండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది, ఇది నిద్రను ప్రేరేపించే మెలటోనిన్‌ను ఉత్పత్తి చేయడంలో సహాయ పడుతుంది.అప్రయోజనాలు.జీర?సమస్యలు: కొంత మందిలో, పాలతో అరటి పండు తినడం వల్ల కడుపు ఉబ్బరం, అజీర?ం మరియు విరేచనాలు వంటి జీర? సమస్యలు రావచ్చు అనటం తప్పు. అలెర్జీలు, పాల లేదా అరటి పండ్లకు అలెర్జీ ఉన్నవారికి ఈ కలయిక సిఫార్సు చేయబడలేదు. శ్లేష్మం పెరుగుతుంది. కొంత మందిలో, పాలతో అరటి పండు తినడం వల్ల శ్లేష్మం పెరగవచ్చు ముగింపు. ఈనూతన కలయికను ప్రారంభించాలంటే, శరీరం ఎలా స్పందిస్తుందోచూడటానికి చిన్న పరిమాణంతో ప్రారంభిం చండి. జీర? సమస్యలు లేదా డయాబెటిస్ ఉంటే, పాలతో అరటి పండు తినడం మంచిది. పాలు లేదా అరటి పండ్లకు అలెర్జీ ఉంటే ఈకలయికను నివారించడం మంచిది. పాలను పుల్లటి పండ్లతో గానీ, అరటిపండ్లతో గానీ తీసుకోకుండా చూడాలి. బనానా షేక్ అనే ద్రావకాన్ని చాలా మంది ఇష్టంగా తాగు తుంటారు. కానీ, ఇది ఆరోగ్యకర కాంబినేషన్ కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## మునుపు వివాహ సంబంధాలలో పెళ్ళిచూపులు ఒక ముఖ్య ఘట్టం.

**మంత్రాలయం సెప్టెంబరు30 (నందిదినపత్రిక ప్రతినిధి)**మగపెళ్ళి వారు అబ్బాయితో సహా అమ్మాయి మాట్లాడే అన్నింటినీ అంచనా వేసి అతని గుణగణాలను నిర్ణయించుకొని తరువాత అమ్మాయిని చూపెడతారు. పద్మాసనంలో కూర్చొంటే సౌమ్యుడనీ,నడుము నిటారుగా కూర్చుంటే ఆత్మ విశ్వాసం గలవాడనీ. కొనవేళ్ళతో కలిపితే అంటే ముట్టక ఉంటాడనీ, వేళ్ళ సందులో నుంచి అన్నం పడిపోతూ ఉంటే లక్ష్మి నివాసి కాదని,బాగా నమలి ఓపిగ్గా తింటే ఓపిక కలవాడని, తొందరగా తింటే తొందరపాటు గలవాడనీ,మొదట కారం తింటే కోపిష్టి అనీ, అన్ని కూరలు తింటే సంపూరు?డనీ, నాకి నాకి తింటే లోభి అనీ, కంచెంలో ఒక్క మెతుకు లేకుండా తింటే జాగ్రత్త పరుడిని. కొంత వదిలేస్తే దుబారా పరుడని, ఇలా అబ్బాయి లోని గుణ గణాలను, అతని వ్యక్తిత్వాన్ని అంచనా వేసే అవకాశం ఉందనీ, మనిషి ఎక్కువగా లోపాలు గ్రహించి ఏదోచాకు చెప్పి తిరస్కరిస్తారని గతికితే (తింటే) అతకదు సంభందం కుదరదు, తిరస్కరిస్తారు అని పైనానుడి అర్ధం.

## మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక స్ఫూర్తితో ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం.



**నందికొట్కూరు సెప్టెంబర్ 30(నంది పత్రిక)**మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ 153 వ ఆవిరావే దినోత్సవం మరియు షాహిద్ భగత్ సింగ్ 118 వ జయంతిని పురస్కరించుకొని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నందికొట్కూరు పట్టణం నందు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కి అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి వై నరసింహులు మాట్లాడుతూ నేడు దేశంలో ఆర్ఎస్ఎస్ మనవాద కార్పొరేట్ ఫాసిజానికి వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే సామాజిక సూర్తితో షాహిద్ భగత్ సింగ్ విప్లవ పోరాటాల వరసత్వాన్ని మెలవించి ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఎటువంటి సాంకేతిక అభివ ృద్ధి లేని అత్యంత వెనకబడ్డ కాలంలో 153 సంవత్సరాల క్రితం కుల వివక్షతకు వ్యతిరేకంగా సాంఘిక సమానత్వం కోసం జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ స్థాపించారన్నారు. సమానత్వానికి చదువు ముఖ్య భూమిక పోషిస్తుందని దళితులకు వెనుకబడ్డ వర్గాలకు ముఖ్యంగా మహిళలకు చదువును నేర్పించడంలో బ్రాహ్మణ భావజాలం నుండి అనేక అవంతరాలను ఎదుర్కొని ఎందరినో విద్యావంతులుగా తీర్చిదిద్దిన గొప్ప మహనీయులు అని కొనియాడారు. ఫాసిస్టు పాలకులు మనువాదాన్ని అమలు చేయచూస్తుందని మరియు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో దళితులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో దళితులపైన దాడులు తీవ్రతం జరిగిన గాని ఆయన స్పందించకపోవడం ఫాసిస్ట్ పాలనకు నిదర్శనం అన్నారు. అందువల్ల మను వాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు తీవ్రతం చేసి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం గోపాల్. ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పి మజీద్ మియా. ఫ్రూట్ వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు పి తిక్కయ్య .ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఆర్ శివ .ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దేవన్న. హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు స్వాములు పాల్గొన్నారు

## నిబంధనకు విరుద్ధంగా హైవే రోడ్డు నిర్మాణ పనులు




**పాములపాడు సెప్టెంబర్ 30 (నంది పత్రిక)–:** ఎర్రగుడూరు గ్రామం వద్ద నేషనల్ హైవే పనులలో సర్వీస్ రోడ్డు 7.5 మీటర్లు ఉండాల్సి ఉండగా, పనులు చేస్తున్న గుత్తేదారు నిర్లక్ష్యంగా కేవలం మూడు మీటర్ల లోపే నిర్మిస్తూ నిర్లక్ష్యంగా రహదారి నిర్మిస్తున్నాడంతో గ్రామస్తులు మరియు ఐటిడిపి మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ పనులను అడ్డుకున్నారు. సర్వీస్ రోడ్డులో రెండు వాహనాలు ఎదురెదురుగా క్రాస్ కావాల్సి ఉండగా కేవలం ఒక్క బస్సు మాత్రమే అతి కష్టం మీద క్రాస్ అయ్యే విధంగా సర్వీస్ రోడ్డు డ్రైనేజీ నిర్మిస్తున్నారని రమేష్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కంపెనీ నిర్వాహకులకు 7.5 మీటర్ల సర్వీస్ రోడ్డు నిర్మించాలని లేదంటే పనులు నిలుపుదల చేయాలని గ్రామంలో కూడా సర్వీస్ రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని, దీనిని సరైన రీతిలో సర్వీస్ రోడ్డు నిర్మించిన కుంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తామని రమేష్ నాయక్ అన్నారు

## శ్రీ జోగులాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు, నంది పత్రిక....**దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున అలంపూర్ క్షేత్రంలో వెలసిన శ్రీ జోగులాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి, అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పట్టువస్త్రాలను సమర్పించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అమ్మవారిని,స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. తొలుత బాలబ్రహ్మేశ్వర స్వామి వారికి అభిషేకం చేశారు.. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్ కు ఆలయ మర్యాదలతో పూర?కుంభ స్వాగతం పలికారు. పట్టువస్త్రాల సమర్పణ అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం తో తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రతి ఏటా పట్టు వస్త్రాలు సమర్పించే ఆనవాయితీని పాటిస్తూ, జోగులాంబా సమేత శ్రీబాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం జరిగిందన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు..స్వామి, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.కలెక్టర్ వెంట దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ బి.సుధాకర్ రెడ్డి, అలంపూర్ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లలితా దేవి అలంకారంలో మహాలక్ష్మి అమ్మవారు.



**బేతంచెర్ల సెప్టెంబర్ 30 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పొలిమేరలో వెలసి ఉన్నప్రముఖ వైష?వ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం నందు నిర్వహించబడుతున్న దసరా ఉత్సవాలు -2025 లో భాగంగా మంగళవారం దుర్గాష్టమినాడు, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, శ్రీ దుర్గా దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉపకమిషనర్ %ఒ% దేవ స్థానం కార్య నిర్వహణ అధికారి డి. రామాంజనేయులు ఆధ్వర్యంలో సాయంకాలం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి,సహస్ర దీపాలంకరణ సేవ, దేవస్థానం వీధుల గుండా వాహన సేవ నిర్వహించడం జరిగినది.గోవింద నామ స్మరణంతో దేవాలయ పరిసర ప్రాంతాలు మారు మోగాయి. భక్తులు ఆనందో త్సాహముల నడుమ వాహన సేవా కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడిగా కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి నియామకం



**సిరివెళ్ల(నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలిని ఏర్పాటు చేసి కొత్త సభ్యులను నియమించింది. ఈ సందర్భంగా మన ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చెందిన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారిని కూడా ఈ సలహా మండలి సభ్యుడిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నియామకంపై శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా మీద ఉంచిన విశ్వాసానికి క ృతజ్ఞతలు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారికి తగిన కనీస వేతనాలు లభించేలా క ృషి చేస్తాను. ఈ సలహా మండలి ద్వారా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యల్లో భాగస్వామిగా ఉండడం గౌరవంగా భావిస్తున్నాను.అని తెలిపారు. గమనించదగ్గ విషయం ఏమంటే, ఈ కనీస వేతనాల సలహా మండలి రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు తగిన కనీస వేతనాలను నిర?యించడంలో ప్రభుత్వానికి సలహా ఇవ్వడం ప్రధాన ఉద్దేశ్యంగా పనిచేస్తుంది.

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు ద్వారా పశ్చిమగోదావరి జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి.






## కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ.

**భీమవరం చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 30 నంది పత్రిక** మంగళవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా అభివ ృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, పీఏసీ చైర్మన్ భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాక ృష?, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందరరేగా ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖ, పౌరసరఫరాలు తదితర శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును సమీక్షించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివ ృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తోందని వాటి ఫలాలు ప్రజలకు చేరాలంటే అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానమంత్రి ముద్ర యోజన కింద బ్యాంకులు లబ్ధిదారులకు విరివిగా రుణాలు మంజూరు చేసి పేద వర్గాల ఆర్థిక పురోగతికి చేయూతనివ్వాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారి జిల్లాలో చేపట్టిన జల జీవన్ మిషన్ పనుల గురించి వివరిస్తూ జిల్లాలో జెజెఎం క్రింద రూ.1,735 కోట్ల అంచనా వ్యయంతో 1,489 పనులకు ముంజూరు చేయడం జరిగింది అన్నారు. వీటిలో రూ.1,400 కోట్లను వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మంజూరు చేయడం జరిగిందని, దీనికి అవసరమైన స్థల సేకరణను విజ్ఞేశ్వరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జెజెఎం క్రింద రూ.100.83 కోట్లు ఖర్చు చేసి 877 పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందరరేలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ జెజెఎం పనులు మంజూరు కాలేదో వివరాలను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి నాబార్డ్, సిఆర్ఎఫ్, సి ఆర్ ఐ ఎఫ్ పనులు ప్రగతి గురించి సంబంధిత అధికారులను కేంద్రమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేలో భీమవరం శాసనసభ్యులు మాట్లాడుతూ భీమవరం యనమదుర్రు డ్రైన్ పై అసంపూర్తి నిర్మాణంలో ఉన్న మూడు వంతులకు అప్రోచ్ రోడ్డులతో పూర్తి చేయవలసి ఉందని దీనికి అంచనావేయంగా రూ.36 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ విషయమై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రస్తావించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ద ృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది తెలిపారు. తాడేపల్లిగూడెం, తణుకు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ శాసనసభ్యులు మాట్లాడుతూ రోడ్ల గుంతలు పూడ్చడంతో ప్రయోజనం లేదని, మందపాటి సింగిల్ లేయర్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందరరేగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లాలో అమలవుతున్న వివిధ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలు తీరును డిఎంహెచ్ఓ సమావేశంలో వివరించారు. వ్యవసాయ శాఖ పై సమీక్షిస్తూ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని రైతులు కోరిన విధంగా యూరియా సరఫరా చేయడం జరిగిందని, జిల్లాలో వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగంలో మన జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందని తెలిపారు. అలాగే డ్వాక్రా మహిళలతో గుర్రపు డెక్క ద్వారా వర్మీ కంపోస్ట్ తయారీని ప్రారంభించి రైతులకు అమ్మకాలు చేపట్టడం జరిగిందని, ఈ కంపోస్ట్ కు అధిక పోషక విలువలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో రుజువైందని వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు వివరించారు. గ ృహ నిర్మాణాలపై జరిగిన చర్చలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు టిడ్కో గ ృహ నిర్మాణాలపై ప్రస్తావిస్తూ పది సంవత్సరాల క్రితం ప్రారంభించిన ప్రాజెక్టు కారణంగా కొంతమందికి వయోపరిమితి దాటిపోవడంతో లోన్లు మంజూరు కావడం లేదని, వారు కట్టిన డబ్బులు వెనక్కి ఇవ్వాలని కొంతమంది కోరుతున్నారని ఈ సమస్యలకు పరిష్కార మార్గాలను చూపాలని కోరారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టుతున్న ప్రచార ప్రక్రియను మంత్రికి వివరించారు. జీఎస్టీ సంస్కరణల అమలులో భాగంగా ధరల తగ్గుదలపై ప్రజలకు తెలియజేసేందుకు ఎగ్జిబిషన్స్, ర్యాలీలు, వర్క్ షాప్ లు సచివాలయ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత గత సమన్వయ కమిటీలు తీసుకున్న నిర?యాలపై తీసుకున్న చర్యలపై సంబంధిత అధికారులు సమావేశానికి నివేదించారు. ఈ సందరరేగా సూపర్ జిఎస్టి....సూపర్ సేవింగ్స్ కరపత్రాన్ని కేంద్ర మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాక ృష?, జెసి టి .రాహుల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ఎం.శ్రీహరి, ఆర్డిఓ దాసిరాజు, డిపిఓ ఎం. రామనాథరెడ్డి, సిపిఓ కె. శ్రీనివాసరావు, డ్వామా పీ.డి డాక్టర్. కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, డిఎం అండ్ హెచ్ ఓ జి. గీతాబాయి, డి సి హెచ్ ఎస్ పి సూర్యనారాయణ, జిల్లా గ ృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఎల్ డి ఎం నాగేంద్రప్ర సాద్, ఆర్ అండ్ బి ఎస్. ఇ ఎ. శ్రీనివాస్, జిల్లా లేబర్ ఆఫీసర్ ఎ.లక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు కె.రామచంద్రారెడ్డి, ఏసుబాబు,టి.రామకుమార్, బి.విజయ సారథి, ఎం. అంజయ్య, జి.క ృష?మోహన్, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.





# ధర్మవరం మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**సంస్కృతి సేవా సమితి వైదేహి హాస్పిటల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు**

**హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులపై ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని**

**స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కింద ఇప్పటివరకు 48 లక్షల మందికి ఉచిత పరీక్షలు**

**ఎన్టీఆర్ వైద్య సేవ పథకంతో రాష్ట్ర ప్రజలకు 25 లక్షల వరకూ ఉచిత వైద్య సాయం**

**మున్సిపల్ కార్మికుల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**స్వచ్ఛతా హి సేవ సఫాయి మిత్ర సురక్ష శివిర్ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్.**

**ధర్మవరం, చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 30 నంది పత్రిక** ధర్మవరం పట్టణంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ మంగళవారం పలు ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా పట్టణంలో నూతన భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించి కార్యకర్తలకు ఉత్సాహం నింపిన మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవ %--% సఫాయి మిత్ర సురక్ష శివిర్ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందరరేలో సంస్క ృతి సేవా సమితి ఆధ్వర్యంలో, వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో మున్సిపల్ కార్మికుల కొరకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ు ఆరోగ్యంపై చాలా మంది నిర్లక్ష్యం వహిస్తూ ఉంటారు. బయటకు బాగానే ఉన్నామనిపించినా లోపల అవయవాల్లో సమస్యలు దాగి ఉండవచ్చు. కాబట్టి ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు. వ్యాధి ముదిరాక పరీక్షలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదు. ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు తరచూ శారీరక శ్రమతో పాటు అశ్రద్ధ వహిస్తారు కాబట్టి వారిలో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. అందుకే ఈ వైద్య శిబిరం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు.

మంత్రి హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులపై ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. రాష్ట్రంలో నాలుగు కోట్లకు పైగా ప్రజలకు య న్ సీ డి. 4.0 ద్వారా ఆరోగ్య పరీక్షలు జరుగుతున్నాయని, ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వ్యాధుల నిర్ధారణ చేస్తున్నామని వివరించారు. గత సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా 15 లక్షల 60 వేల కొత్త క్యాన్సర్ కేసులు బయటపడ్డాయని, వారిలో 8 లక్షల 74 వేల మంది మరణించారని ఆయన గుర్తుచేశారు. దీనిని ద ృష్టిలో పెట్టుకొని ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా 18 సంవత్సరాల పైబడి ఉన్న యువతకు నోటి క్యాన్సర్ పరీక్షలు, యువతులకు బ్రెస్ట్ క్యాన్సర్, 30 సంవత్సరాల పైబడి ఉన్న ప్రతి మహిళకు సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు అందిస్తున్నామని వెల్లడించారు. 77 శాతం మంది మహిళలు ఈ మూడు క్యాన్సర్ల కారణంగానే మరణిస్తున్నందున వాటిని అరికట్టే దిశగా ప్రభుత్వం క ృషి చేస్తోందని ఆయన తెలిపారు.



**మంత్రి మరో ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావిస్తూ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వస్థ్ నారీ %--% సశక్త్ పరివార్ అభియాన్ కింద రాష్ట్రంలో ఇప్పటివరకు 48 లక్షల మంది ఉచితంగా పరీక్షలు చేయించుకున్నారు. ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం బలంగా తయారవుతుంది అనే ప్రధాన లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఇప్పటికే కోటి నలభై లక్షల కుటుంబాలకు ఉచిత వైద్య సహాయం అందిస్తున్నారు. దాదాపు 25 లక్షల రూపాయల వరకు ఖరీదైన చికిత్సలు కూడా ఉచితంగానే అందించబడుతున్నాయి అని తెలిపారు. ఈ శిబిరంలో క్యాన్సర్, రక్తపోటు (బీపీ), షుగర్, కీళ్లు, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, న్యూరో, ఇ న్ టీ వంటి విభాగాలకు చెందిన ఆరోగ్య పరీక్షలు మున్సిపల్ కార్మికులకు నిర్వహించారు.



# శక్తికన్నా యుక్తి గొప్పది.

## ఒక రైతుకు చెందిన ఒక ముసలి గాడిద అతడి పాడుపడిన బావిలో పడి పోయింది.

**మంత్రాలయం సెప్టెంబరు30 (నందిదినపత్రిక ప్రతినిధి)** బావిలో పడిన ఆగాడిద గంటల తరబడి ఏడుస్తూ ఉంది. రైతు దాన్ని ఎలా బయటకు తీయాలని ఎంతో ప్రయత్నించి విఫలుడు అయ్యాడు. చేసేది లేక ఆగాడిద చాలా ముసలిది అయిందని, పైగా బావిని కూడా ఎలాగైనా పూడ్చేసే స్థితి నందు కలదని పుడ్చేయడానికి నిర?యించుకున్నాడు. తన పొలంలోని మట్టిని తెచ్చి బావిలో పోయడం మొదలు పెట్టాడు. మొదట్లో, ఆగాడిద భయంతో, ఆందోళనతో గట్టిగా అరిచింది. కానీ కొద్దిసేపటి తర్వాత అది నిశ్శబ్దంగా ఉండిపోయింది. కొద్దిరోజుల తరువాత రైతు బావిలోనికి చూసి ఆశ్చర్య పోయాడు. తాను పోసే ప్రతి గంప మట్టి దాని వీపుపై పడినప్పుడల్లా, ఆగాడిద ఆమట్టిని ఝాడించి, విదిలించుకొని కిందకు పడేసి, దానిపై ఒక అడుగు పైకి ఎక్కుతోంది. రైతు మట్టిని అలేగే త్రవ్విపోయడం ప్రారంభిచాడు, కొద్దిరోజుల లోనే ఆగాడిద బావి నుంచి సురక్షితంగా బయటపడింది. ఈకథ లోని ప్రేరణ :మట్టి గాడిదను పాతి పెట్టడానికి వేయబడింది. దానిని అది తనకు రక్షణ మార్గంగా మార్చుకొని బయట పడింది. అలాగే ప్రతి మనిషి తన ద ృక్పథం మార్చుకొని తన భవిష్యత్తును మార్చుకోవాలి. ప్రతి ప్రతికూల పరిస్థితిని అనుకూలంగా మార్చు కోవాలి. ఆగాడిద అలసి పోకుండా ప్రతి గంప మట్టికి ఒక్కో అడుగు పైకి ఎక్కినట్లు నిరంతర క ృషే విజయానికి మార్గం. జీవిత సాఫల్యానికి నిరంతరం క ృషి చేయి.మొదట్లో గాడిద అరచి నిరాశకు గురయింది. కానీ త్వరగా తెలివిగా కోలుకొని పరిష్కారం కనుగొంది. కావున మనం జీవిత సమస్యలకు ఏడ్వడం కంటే పరిష్కారం వెతకడం మంచిది. ఇతరులు నిన్ను పడగొట్టడానికి వేసే ప్రతి రాయిని పునాది రాయిగా, నీవిజయ మార్గ మెట్లుగా మార్చుకొని ఎదుగు.ప్రతి విమర్శను నీ అభివ ృద్ధికి అవకాశంగా మార్చుకో ! ఎవరూ గాడిదను రక్షించలేదు. తెలివితో, సామర్థముతో తనను తాను రక్షించుకుంది. నీసామర్థ్యంపై నీకున్న నమ్మకమే నిన్ను ముందుకు నడిపిస్తుంది. జీవితఅడ్డంకులు ఆపదలు కావు, అవకాశాలుగా భావించి ఎదుగు ప్రతి సమస్య లోనూ ఒక పరిష్కారం దాగి ఉంటుంది. మట్టి అడ్డంకి కాదు, మెట్టయింది కదా గాడిదకు. మరి నీకేందుకు కాదు.గాడిద తెలివిగా మట్టిని విదిలించుకొని,ఝాడించుకొని, దాని మీద నిలబడే వ్యూహం అనుసరించింది. కావున మీకు కూడా శ్రమతో పాటు స్మార్ట్ వర్క్ అవసరం. నీతల రాతను నిర?యించేది విధికాదు, నీ క ృషి మాత్రమే. రైతు దాన్ని పాతిపెట్టాలని నిర?యించుకున్నాడు, కానీ గాడిద బయటపడాలని నిర?యించుకుంది. కావున నీద ృఢ నిర?యమే నీ ఉజ్వల భవిష్యత్తు.

# కురుపితామహుడు భీష్ముడు

**మంత్రాలయం సెప్టెఃబరు30 (నందిదినపత్రిక ప్రతినిధి)** శంతనుడికి, గంగాదేవికి అష్టమ శిశువుగా జన్మించిన వాడు దేవవ్రతుడు . శంతనుడు తనను వివాహం చేసుకుంటానని కోరినప్పుడు , గంగాదేవి, "నేను ఏమి చేసినా ప్రశ్నించకూడదు . అలా అడ్డు తగిలితే , నేను నిన్ను విడిచి వెళ్ళిపోతాను " అని షరతు విధించింది . అందుకు సమ్మతించాడు శంతనుడు . వారి కాపురం హాయిగా సాగుతోంది .గంగాదేవికి ముద్దులొలికే కొడుకు పుట్టాడు . ఆ బిడ్డను తీసుకువెళ్లి నదిలో పడేసింది గంగ . ఖిన్నుడైన శంతనుడు , తాను ఆమెకు ఇచ్చిన మాటను గుర్తుంచుకొని , ఏమీ అనకుండా మౌనంగా ఉండిపోతాడు . ఆ తర్వాత పుట్టిన ఆరుగురు పుత్రులనూ ఆమె నిర్దాక్షిణ్యంగా నదిలో జారవిడుస్తుంది . ఈవిధంగా ఏడుగురు బిడ్డలను గంగలో పడేస్తుంది . ఎనిమిదవ పుత ృడిని కూడా అలాగే నదిలో పడవేస్తుండగా భరించలేకపోయిన శంతనుడు ఆమెను అడ్డుకుంటాడు . తను విధించిన నిబంధన మేరకు గంగాదేవి ఆ బిడ్డను తనతో తీసుకువెళ్లి , పెంచి పెద్దవాడిని చేసి , తిరిగి తెచ్చి అప్పగిస్తానని చెప్పి దేవలోకానికి వెళ్ళిపోతుంది . అన్న మాట ప్రకారం, ఆ బిడ్డను పెంచి పెద్దవాడ9యిని చేసి శంతనుడికి అప్పచెప్పి వెళ్ళిపోయింది . ఒకనాడు శంతనుడు సత్యవతి అనే మత్స్య కన్యను చూసి మోహించాడు .ఒకనాడు శంతనుడు సత్యవతి అనే మత్స్య కన్యను చూసి మోహించాడు . ఆమెను వివాహం చేసుకుంటే , ఆమెకు కలగబోయే కుమారుడే సింహాసనాన్ని అధిష్టించాలని షరతు విధించాడు ఆమె తండ్రి దాశరాజు . ముందు పుట్టిన గంగానందనుడు ఉండగా , తర్వాత పుట్టిన బిడ్డకు రాజ్యపాలన అప్పగించలేనని తనలో తానూ కుమిలిపోతుంటాడు శంతనుడు . విషయం తెలుసుకున్న గంగానందనుడు తండ్రి కోసం తానూ జీవితాంతం బ్రహ్మచారిగా ఉండిపోతానని భీష్మ ప్రతిజ్ఞ చేసాడు . నాటి నుంచి భీష్ముడయ్యాడు . అందుకు ప్రతిగా శంతనుడు , తన కుమారుడికి స్వఛేదమరణం అనే వరాన్ని ప్రసాదించాడు .తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి జీవితాంతం బ్రహ్మచర్య దీక్షను కొనసాగించాడు భీష్ముడు . అయితే, కురు వంశాన్ని సంరక్షించే భాధ్యతను తన మీద వేసుకుంటాడు . కురుపాండవులకు శస్త్రాస్త్ర విద్యలను నేర్పించాడు . కురుక్షేత్ర యుద్ధంలో కౌరవుల పక్షాన నిలబడి యుద్ధం చేసాడు . శిఖండిని అడ్డుగా పెట్టుకుని అర్జునుడు చేసిన యుద్ధంలో గాయపడిన భీష్ముడు , అంపశయ్యపై పరుండి, యుద్ధం ముగిసిన తరవాత తన వద్దకు వచ్చిన పాండవులకు నీతిబోధ చేసి , ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చాక దేహత్యాగం చేస్తాడు . మనం పఠించే విష?సహస్రనామాలు ఆయన నోటివెంట వెలువడినవే. ఆయన జీవితం భారతీయులకు ఒక గ్రంధంలాంటిది .

# సర్దార్ భగత్ సింగ్ జయంతి.

**మంత్రాలయం సెప్టెంబరు30 (నందిదినపత్రిక ప్రతినిధి)** పన్నెండేళ్లకే భరతజాతివిముక్తి కోసం కంకణం కట్టి పద్నాలుగు ఏళ్లకే భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అడుగులేశాడు. ఇరవైమూడేళ్లకే ప్రాణత్యాగంచేసి యువతరంలో జ్వాలను రగిల్చిన విప్లవయోధుడు భగత్‌సింగ్. 1907 సెప్టెంబర్ 2న నేటి పాకిస్తాన్‌లోని లాయల్‌పూర్ జిల్లా బంగాలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు భగత్ సింగ్ జన్మించారు. చిన్ననాటి నుంచే తన నరనరాల్లో దేశభక్తిని ఇనుమడింప చేసుకున్నాడు భగత్ సింగ్. అందుకే దశాబ్దాలు గడిచినా ఆవిప్లవ వీరుడిత్యాగం ఇంకా సజీవంగానే ఉంది. దేశ విదేశాల్లో ఎన్నో పోరాటాలకు ఆజ్యం పోసింది. కోట్లాది మందిలో తెగువ నింపింది. 12 ఏళ్ల వయసులో జలియన్ వాలాబాగ్ దారుణాలను చూసి భగత్ రగిలిపోయాడు. సామ్రాజ్య వాద బ్రిటీష్ పాలకులపై కసిపెంచు కున్నాడు. 14 ఏళ్ల ప్రాయంలోనే మహాత్ముడి పిలుపుతో సహాయ నిరాకరణ ఉద్యమంలోకి దూకాడు. గాంధీ అకస్మాత్తుగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నిలిపేయడం భగత్‌సింగ్‌కు నచ్చలేదు. అందుకే తన పంథాలోనే పోరాటం చేయాలని నిర?యించుకున్నాడు. తనకు నచ్చే వేదికలను వెతుక్కున్నాడు. 1926లో నవజవాన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేశాడు. ఆ తర్వాత హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్య పోరాటాన్ని కొనసాగించాడు. 1928లో సైమన్ కమీషన్ వచ్చినప్పుడు పోలీసుల దాడిలో లాలాలజపతిరాయ్ చనిపోవటంతో భగత్‌సింగ్ నెత్తురు ఉడికిపోయింది. సహచరులతోకలిసి జాతీయ అసెంబ్లీలో బాంబులు వేయాలన్న ప్లాన్ వేశారు. విజిటర్స్ గ్యాలరీ నుండి బాంబులు వేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ కరపత్రాలు వెదజల్లారు. బ్రిటీష్ హైకమిషనర్ సాండర్స్‌ను కాల్చిచంపాడనే అభియోగంకింద భగత్‌సింగ్‌తో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను 1931 మార్చి 23న లాహోర్‌లో ఉరితీశారు. అనంతరం అత్యంత పాశవికంగా భగత్‌సింగ్ మ ృతదేహాన్ని తెగనరికి దహనం చేశారు. కానీ భగత్‌సింగ్ ఎవరిని చంపలేదని సాక్షాత్తు పాకిస్థాన్ పోలీస్‌శాఖ లాహోర్ న్యాయ స్థానానికి తెలిపింది. దీన్ని బట్టి చూస్తే పోరాటయోధుడిని కావాలనే బ్రిటిష్ ప్రభుత్వం హత్య చేసిందని తెలుస్తోంది. ఉరిని తప్పించుకునే అవకాశం ఉన్నా. తన ఉరి దేశ స్వాతంత్ర్య పోరాట సూర్తేని పెంచుతుందని తాను చావును ఆహ్వానించాడు. చరిత్రవీరుల్ని, విప్లవధీరుల్ని పుట్టిస్తుంది. అలాంటి పోరాట యోధుడే భగత్‌సింగ్. భరతమాత సంకెళ్లను తెంచేందుకు, ఉరితాడునే పూమాలగా మెడలో వేసుకున్న ధైర్యశాలి. ఆయన సూర్తే భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచింది.

## జిల్లా కేంద్రంలో స్ట్రాంగ్ ఏర్పాటును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30 ( నంది పత్రిక )** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో స్ట్రాంగ్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రి కళాశాల భవనాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డిగ్రి కళాశాల భవనము క్షుణ?ంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూము ఏర్పాటుకు కిటికీలు, వెంటిలేటర్లను పూర్తిగా మూసివేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూముకు రంగులు వేయించాలని, విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకొని సీసీ కెమెరాలు అమర్చాలని తెలిపారు. నిరంతరం పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని కలచివేసే బాధలు ఎన్నో

### ప్రభుత్వ అధికారులకు కనువిప్పు కలగాలి

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30 ( నంది పత్రిక) ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడువీరాపురం గ్రామపంచాయతీలోని వెంగళరావుపేట గ్రామంలో నెలకొన్నాయి. ఈ గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లే కనీస రహదారి లేకపోవడంతో, ఒక మనిషి మ ృతదేహాన్ని తీసుకెళ్లే బాధ్యత తీసుకున్న గ్రామస్థులు నడుము లోతు నీళ్లలో, బురదలో మోస్తూ వెళ్లాల్సిన దుస్థితిలో ఇబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఈ మార్గం పూర్తిగా వర్షపు నీళ్లతో నిండిపోతూ, సుమారు రెండు అడుగుల బురదతో పూర్తిగా అపాయంగా మారుతోంది. వ ృద్ధులు, మహిళలు, పిల్లలు ఈ మార్గంలో ప్రయాణించలేరు. అలాంటిది, మ ృతదేహాన్ని తీసుకెళ్లే పరిస్థితి ఎంత భయానక మైందో ఊహించుకోవచ్చు. గ్రామస్తులు అనేకసార్లు గ్రామపంచాయతీ, మండల అధికారులు మరియు సంబంధిత ప్రజాప్రతినిధులను సంప్రదించినా, ఎలాంటి స్పందన లేదు. ఇదే విధంగా ఉండటంతో ప్రజల్లో తీవ్ర అసంత ృప్తి, వేదన వ్యక్తమవుతుంది.తక్షణమే స్మశాన వాటికకు పక్కా రహదారి నిర్మించాలి.

తాత్కాలికంగా అయినా బాట మార్గాన్ని ఏర్పాటు చేయాలి.

పంచాయతీ, గ్రామీణ అభివ ృద్ధి శాఖ స్పందించి చర్యలు తీసుకోవాల , గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఇది మానవత్వానికి తగిన పరిస్థితేనా? చివరి గమ్యం సైతం ఇంత అధ్వానంగా అధ్వానంగా ఉండాలి అనుకోవడం, హ ృదయ విదారకంగా ఉంది. ఈ అంశంపై సంబంధిత అధికారులు స్పందించి, ప్రజల కష్టాలను తొలగించేలా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఉందని గ్రామస్తుల ఆవేదనను ప్రభుత్వం, మీడియా గమనించి పరిష్కారం చూపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.







# బతుకమ్మకు దారేది..??

### - ఇబ్బంది పడ్డ మహిళలు
### - పట్టించుకోని అధికారులు



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30( నంది పత్రిక ) ములుగు పట్టణ కేంద్రంలో పత్తిపల్లి నుండి తోపుకుంట వెళ్లే దారిలో దారికి అడ్డంగా ఫ్లెక్సీ కట్టి రోడ్డును బ్లాక్ చేశారు. మంగళవారం ములుగులో బతుకమ్మ పండుగ సందర్భంగా తోపుకుంటకు వెళ్లి బతుకమ్మ ఆడే మహిళలు రోడ్డు మీద ఫ్లెక్సీ కట్టి దారిని మూసివేయడంతో మహిళా మణులు పిల్లలు పెద్దలు అందరూ చాలా ఇబ్బంది పడ్డామని తెలిపారు. బతుకమ్మ పండుగ చివరి రోజు చాలామంది మహిళలు తోపుకుంటకు వెళ్లి బతుకమ్మ ఆడుతారని తెలిసిన రోడ్డుపైనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఏంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఇంత జరుగుతున్నా రోడ్డుపై ఇబ్బందులు ఏర్పడకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని, పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# మిర్చి రైతుల కంట కన్నీరు.

### శాపం మారిన గోదావరి వరదలు.





ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30( నంది పత్రిక) గోదావరి వరదలు మిర్చి రైతులను తీవ్రంగా నష్టపరిచింది. మిర్చి నారు పెరిగి మొక్కలు నాటే దశలో గోదావరి వరదలు, మూడు పర్యాయాలు సంభవించడంతో, రైతులు తీవ్రంగా నష్టపోయారు. దుక్కులు దున్ని బోధేలు తోలి, లేడర్ పైపులు వేసి, మల్ సింగ్ షీటు పరిచి, మొక్కలు నాటే దశలో ఆకస్మికంగా గోదావరి వరదలు సంభవించడంతో, గోదావరి పరివాహక ప్రాంతమైన, ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లోని పరివాహక లంకలు గుండా గోదావరి వరదలు ప్రవహించడంతో, మిర్చి తోటలు మునిగిపోయాయి. అంతేకాక వరద ప్రవాహానికి మల్చింగ్ షీటు, లేడర్ పైపులు కొట్టుకుపోయాయి. వెంకటాపురం మండల కేంద్రం శివారు పొట్టి గడ్డ, బూర్గూడెం లంకలలో వెంకటాపురం చెందిన ఒక ప్రముఖ రైతు నాలుగు కిలోల మిర్చి విత్తనాలను వేసి, పీజలు కట్టి, నారు మొక్క నాటే దశ వరకు పెంచారు. మొక్క వేసే దశకు పెంచగా ఆకస్మికంగా గోదావరి వరదలు రావటంతో,సోమవారం మిర్చినారు మళ్ళు నీట మునిగిపోయాయి. దీంతో సుమారు 30 ఎకరాలకు పైగా సరిపడే అధిక దిగుబడి నుంచే మిర్చి వంగడం నారు మళ్ళు వరద నీట మునిగి మొక్కలు చనిపోయాఇ. దీంతోఆ రైతుకు సుమారు నాలుగు లక్షల రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది. మిర్చి రైతులకు లక్షలాది రూపాయల నష్టం కలిగించిన గోదారమ్మ తల్లి, మంగళవారం సాయంత్రం నుండి నెమ్మదిగా తగ్గుముఖం పట్టింది. గోదారమ్మ తల్లి తల్లిశాంతించవమ్మా అంటూ అనేకమంది మహిళలు పసుపు, కుంకాలు పూలతో వరద నీటిలో వదిలి, శాంతించమని వేడుకున్నారు. వెంకటాపురం టు చర్ల భద్రాచలం రాకపోకలు నిలిచిపోయాయి.

# స్థానిక సంస్థ ల ఎన్నికలను పకడ్బందిగా నిర్వహించాలి.





### అధికారుల పాత్ర కీలకం
### పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30 ( నంది పత్రిక ) రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థ ల ఎన్నికల నిర్వహణ పై ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్ధవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక ద ృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందరాలలో అన్ని బ ృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. , జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని అన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిరి?త ఫార్మాట్ లో సమర్పిచాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్ధవంతంగానిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివ ృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్లైన్ %ద% కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్కాస్టింగ్ తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు, జిల్లాలో ఎన్నికల ప్రక్రియపారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులుబాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలి. శాంతియుత, స్వేచ్ఛాత్మక మరియు పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు క ృషి చేయాలని స్పష్టం చేశారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తు చేశారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమనిహెచ్చరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ సమావేశం లో డి పి ఓ దేవ్ రాజ్, సి పి ఓ ప్రకాశ్, ఆర్ టి ఓ శ్రీనివాస్, ఎల్ డి ఎం జయ ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు కోడ్ అమలు.

### పార్టీల జండాలు తొలగింపు.
### విగ్రహాలకు ముసుగులు.









ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30 ( నంది పత్రిక) స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో పార్టీ జెండాలను, తోరణాలను తొలగించారు. రాజకీయ పార్టీల స్వర్గీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేశారు. వెంకటాపురం మండల కేంద్రంలోని వేప చెట్టు సెంటర్ బస్ స్టాండ్ సెంటర్లలో, ప్రముఖ నేతల విగ్రహాలకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ పర్యవేక్షణలో, పంచాయితీ సిబ్బంది విగ్రహాలకు ముసుగులు వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, అనుమతులు లేకుండా , వ్యవహరించరాదని, ఎవరైనా కోడ్ ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# ప్రతిభకు పట్టం ఈ డైరెక్టర్

### నా రాజకీయ గురువు మీనాక్షి నాయుడు
### ఏపీ బెస్త సంక్షేమం, అభివృద్ధి డైరెక్టర్గా బెస్త రామంజి

ఆదోని ప్రతినిధి,సెప్టెంబర్ 30,నంది న్యూస్ : అతి సాధారణమైన కుటుంబం, ఎటువంటి రాజకీయ ఓనామాలు తెలియదు కానీ ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ద ృష్టిలో పడి రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చుకొని నేడు రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ గా రామాంజనేయులు నియమితులయ్యారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 32 కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకాలను చేపట్టింది. ఆదోని ప్రాంతానికి చెందిన బెస్త రామాంజనేయులకు చోటు దక్కడం ఆదోని ప్రజలు, విద్యార్థి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనాడు పాదయాత్ర చేపట్టినప్పుడు నుండి టిడిపి అనుబంధ విద్యార్థి విభాగంలో చేరి నియోజకవర్గం స్థాయిలో, జిల్లా స్థాయిలో విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి అక్రమ కేసులకు గురైన తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి టిడిపిలో క్రియాశీలకంగా ముందుకు సాగాడు. అప్పట్లో నారా లోకేష్ రామాంజనేయులు చేస్తున్న విద్యార్థి పోరాటాలను గ్రహించిన ఆయన టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా రామాంజనేయులను నియమించడం జరిగింది. ఇక అప్పటినుండి నారా లోకేష్ చేపట్టిన యువగలం ప్రారంభం నుండి అధికారం వచ్చేంతవరకు తనదైన శైలిలో పార్టీ కోసం కృషి చేస్తూ వచ్చాడు. దీని గమనించిన ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అధిష్టానానికి తన బయోడేటాను పూర్తిస్థాయిలో అందించడాలని ఆదేశించడంతో మంగళగిరిలో ఉన్న పార్టీ కార్యాలయంలో రామాంజనేయులు అందించడంతో నేడు రాష్ట్రస్థాయి పదవి రావడం జరిగింది. ఈ డైరెక్టర్ పదవి మాత్రం ప్రతిభకు పట్టం కట్టినట్లే అని విద్యార్థి సంఘం నాయకులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా అతి చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో పదవి రావడం రామాంజనేయులకు పట్టం కట్టినట్లే అని తన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రామాంజనేయులకు పదవి రావడంతో యువత తనను స్ఫూర్తిగా ప్రతి ఒక్కరు కూడా రాజకీయల్లో ఇదేవిధంగా దూసుకుపోవాలని టిడిపిలో ఉన్న సీనియర్ నాయకులు భావిస్తున్నారు . ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి క ృషి చేసిన ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా క ృతజ్ఞతలు అని ఆయన తెలిపారు. మరీ ముఖ్యంగా తన రాజకీయ గురువు అయినటువంటి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు కు వారి కుటుంబానికి ఎల్లవేళల రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఇటు ఆదోని నియోజకవర్గం లో ఉన్న బెస్త కులానికి చెందిన వారంతా కూడా తమ కులానికి చెందిన రామాంజనేయులకు పదవి రావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి ఘన సన్మానం



సిరివెళ్ల(నంది పత్రిక) రాష్ట్ర కనీస వేతనాల బోర్డు సభ్యులు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి ఘన సన్మానం సిరివెళ్ల సీనియర్ రాజకీయ నాయకులు మాజీ ఎంపీపీ మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి రాష్ట్రస్థాయి పదవి దక్కింది శ్రీకాంత్ రెడ్డి గారి సిన్సియారిటీ సీనియారిటీ పార్టీ పట్ల అంకిత భావం తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ కనీస వేతనాల బోర్డు సభ్యులుగా ఎన్నుకున్నందుకు మెట్టుపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేత నాగార్జున రెడ్డి, మురళి, కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి పూలమాలవేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజాసేవకు అంకితం కావాలని నాగార్జున రెడ్డి, మురళి కోరారు.

# రావణ వాహనంపై సిద్ధిధాత్రి దుర్గగా శ్రీ కామేశ్వరి అమ్మవారు





**సకల సిద్ధి వరప్రదాయిని సిద్ధిధాత్రి అమ్మవారు**
**కనుల పండువగా అమ్మవారి గ్రామోత్సవం**
**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**
**నేడు నిజరూప దర్శనంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్న శ్రీ కామేశ్వరి అమ్మవారు**

మహానంది సెప్టెంబర్ 30 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. 9వ రోజు రావణ వాహనంపై శ్రీ సిద్ధిధాత్రి దుర్గగా శ్రీ కామేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అలంకారాలు నిర్వహించారు.శ్రీ సిద్ధిధాత్రి దుర్గా అమ్మవారిని ఉపాసించిన వారికి సకల సిద్ధులు లభిస్తాయని వేదపండితులు రవిశంకర్ అవధాని పేర్కొన్నారు. ఈ తల్లి పరమశివుడితో కలసి అర్థనారీశ్వరుడిగా అవతరించిందన్నారు. చతురు జే అని,సింహ వాహనాన్ని అధిరోహించి,కమలవాసిని అన్నారు. కుడిచేతుల్లో గదను, చక్రాన్ని,ఎడమచేతుల్లో శంఖాన్ని, కమలాన్ని ధరిస్తుందన్నారు. శ్రీ కామేశ్వరి అమ్మవారు మూలమూర్తి దుర్గాష్టమి నాడు మహిషాసురమర్దినిగా కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా వేదపండితులు,అర్చకులు తెల్ల వారుజామున అభిషేకార్చన పూజలు,మహా మంగళహార తులు,ప్రత్యేక అలంకారం నిర్వహించారు. ప్రత్యేక యాగ శాలలో వేదపండితులు,రుత్వికులు,అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు,కుంకుమార్చన పూజలు నిర్వహిం చారు. సాయంత్రం రావణ వాహనంపై సిద్ధిధాత్రి దుర్గగా అమ్మవారిని కొలువుదీర్చి వేదపండితులు వేదమంత్రాలతో సహస్ర దీపాలంకరణ సేవ,అష్టవిధ మహా మంగళ హారతులు వైభవంగా నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం రావణ వాహనంపై సిద్ధిధాత్రి దుర్గగా అమ్మవారిని ఆశీనులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించి అశేష జనవాహిని నడుమ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,సుబ్బారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,దేవస్థానం అధికారులు,సిబ్బంది,పూజా దాతలు పాల్గొన్నారు.









## శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకారములో దర్శనమిచ్చిన శ్రీ వాసవీ మాత.





బేతంచెర్ల సెప్టెంబర్ 30 (నందిపత్రిక ). స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర అశ్వయుజ శుద్ధ అష్టమి, దుర్గాష్టమి, మంగళవారం నాడు, బేతంచెర్ల పట్టణం నందున్న అమ్మవారిశాల నందు, శ్రీ కన్యకా పరమేశ్వరీ మాత మంగళవారం, శ్రీ మహిషాసుర మర్ధినీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జక్కా శివ కుమార్,వీరి భార్య జ్యోతి %ఽ% సన్, పోలూరు చిన్న సత్యనారాయణ,వీరి భార్య శశి రేఖ %ఽ% సన్, రావూరు కాశీ విశ్వనాథ్,వీరి భార్య జయలక్ష్మి, పొలాది విజయభాస్కరయ్య,వీరి భార్య పార్వతి, కొప్పరపు రాధాక ృష?మూర్తి,కుమారుడు శ్రీనివాసులు వీరి భార్య చంద్రా వతి %ఽ% సన్, ఇల్లూరు లక్ష్మయ్య,వీరి భార్య అనంత లక్ష్మి %ఽ% సన్,గొంట్ల రామాంజనేయులు వీరి భార్య కళావతమ్మ%ఽ% సన్స్,ఓబు గారి చిన్న గంగయ్య,వీరి భార్య జవేశ్వరి %ఽ% సన్, బైసాని శేష ఫణి వీరి భార్య సుజాత %ఽ% సన్, కొప్పరపు పుల్లయ్య,కుమారుడు మణి కంఠ వీరి భార్య జాహ్నవి( ఆర్ల గడ్డ) అలువాల శివ శంకరయ్య, వీరి భార్య లక్ష్మి దేవి, కందగడ్డల రామమూర్తి,వీరి భార్య లలితమ్మ, పాలూరు పెద్ద సత్యం,కుమారుడు ప్రదీప్ వీరి భార్య శ్రలేఖ, పెసల శ్రీధర్,వీరి భార్య వసంత, బచ్చు సీతారామయ్య, వీరి భార్య సుజాత %ఽ% సన్,గుండా సుబ్రహ్మణ్యం ( జిఆర్ ) వీరి భార్య లీలా కుమారి %ఽ% సన్స్, కీ. శే.చిన్ని లక్ష్మీనారాయణ,వీరి భార్య సుభద్రమ్మ %ఽ% సన్స్,ఓబుగారి పెద్ద గంగయ్య వీరి భార్య రమా దేవి %ఽ% సన్స్, కీర్తిశేషులు ఇల్లూరు మురళీ ధర శెట్టి, కుమారులు సునీల్, హేమంత్,మంగళవారం ఉదయం పూజా కార్యక్రమాలు జరిపారు. గుండా గోపాల్ వీరి భార్య జయలక్ష్మి %ఽ% సన్, బైసాని శేషఫణి,వీరి భార్య సుజాత %ఽ% సన్, కీ.శే. రావూరు సుబ్బ గురవయ్య, కీ. శే. కృష? మూర్తి, కుమారుడు కాశీ విశ్వనాథ్,శ్రీనివాసులు (శాశ్వత పూజ), చిన్ని సుబ్రహ్మణ్యం,వీరి భార్య శేషమ్మ సిసిఎస్( శాశ్వత పూజ), కీ. శే. సముద్రాల బాలిశెట్టి గారి భార్య లక్ష్మీ సుబ్బమ్మ,%ఽ% సన్స్, కీర్తిశేషులు మంచి కంటి కృష?మూర్తి గారి భార్య అన్నపూర?మ్మ,%ఽ% సన్స్,కీ. శే. అనుముల కొత్తూరయ్య వీరి భార్య ,కీ. శే. ప్రమీలమ్మ, వారి కుమారులు,నూకల లక్ష్మీనారాయణ వీరి భార్య విజయలక్ష్మి తులసి%ఽ% సన్, కొప్పరపు శేషయ్య,కుమారుడు శేష ప్రసాద్ వీరి భార్య గాయత్రి, కొంకుంట్ల ప్రసాద్ వీరి భార్య జయ భారతి, కీ. శే. మట్టా రాజారాం మరియు మట్టా రామచంద్రయ్య వార్ల కుమారులు,చిన్ని మహేష్, సాయి శ్రీ హర్ష, వీరి భార్య సాయి సంయుక్త, కీ. శే. గుండా లక్ష్మణ స్వామి కుమారులు, కోడళ్ళు, వంక దారి లోకేశ్వర్ గుప్తా వీరి భార్య సుభాషిణి %ఽ% సన్, కొప్పరపు కృష?మూర్తి, వీరి భార్య లక్ష్మీ దేవమ్మ, %ఽ% సన్, కీ. శే.భీమిశెట్టి రత్నమయ్య కుమారుడు హరిబాబు వీరిభార్య శారద,ఆర్వేటి చంద్రశేఖర్ వీరి భార్య ఇందుమతి%ఽ% సన్స్,లగిశెట్టి ఉమామహేశ్వరి,వీరి కుమారుడు వెంకటేష్ వీరందరూ కలిసి శ్రీ మహిషాసుర మర్దన దేవికి రాత్రి పూజా కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఇల్లూరు లక్ష్మయ్య వారిభార్య అనంతలక్ష్మి%ఽ% సన్, చిన్ని సుబ్రహ్మణ్యం వీరిభార్య రమణమ్మ అండ్ సన్స్, అమ్మవారికి 2 వేల 5 వందల రూపాయల విలువగల పట్టు చీరను సమర్పించారు.

# మంత్రి సీతక్కని కావాలని విమర్శిస్తే సహించేది లేదు

## ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30, ( నంది పత్రిక )తాడ్వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి గారు పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ విషయంలో మంత్రి సీతక్క ప్రమేయం లేదని, అధికారులు తమ నియమ, నిబంధనలకు అనుగుణంగా రిజర్వేషన్లు ప్రకటించారని, ముఖ్యంగా రాష్ట్రం అంతటా బీసీలకు రాజకీయ పదవులు దక్కాలని 42% రిజర్వేషన్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, బీసీలకు 42% రిజర్వేషన్ నచ్చని ప్రతిపక్ష నాయకులు కావాలని సీతక్క ని జెడ్పీ చైర్మన్ విషయంలో కావాలని బద్నాం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా రేగ కళ్యాణి మాట్లాడుతూ గత సంవత్సరాన్నర కాలం నుండి స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ విషయంలో అందరికీ సమాన వాటా దక్కాలని, బీసీలకు రాజకీయ పదవులు దక్కాలని, రాజకీయంగా ఎదగాలని రాజకీయ రిజర్వేషన్ విషయంలో 42% ఇస్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు పదవులకు రిజర్వేషన్ ఖరారు అయింది. అందులో భాగంగా ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్ రొటేషన్ పద్ధతిలో వచ్చింది అని, అంతేకాని సీతక్క ప్రమేయం లేదని, అధికారులు తమకు వచ్చిన నియమ, నిబంధనల ప్రకారం రొటేషన్ పద్ధతిలో వచ్చింది అని అన్నారు. అంతేకాని సీతక్క ఒక కులానికో, వర్గానికో మద్దతు ఇచ్చే నాయకురాలు కాదని, కావాలని కొందరు ప్రతిపక్ష నాయకులు సీతక్కను లక్ష్యంగా చేసుకొని ప్రతి చిన్న విషయానికి బద్నాం చేస్తున్నారని అన్నారు. గతంలో ములుగులో మార్కెట్ కమిటీ చైర్మన్ జనరల్ ఉన్నప్పుడు కావాలని పీసా చట్టం ప్రకారం ఎస్టీ చేసింది బి.ఆర్.ఎస్.పార్టీ అని అన్నారు. ఎస్టీ అయిన మార్కెట్ కమిటీని మార్చాలని ఎంతో ప్రయత్నించారని అన్నారు. ఇప్పుడు కావాలని ఎస్టీ రిజర్వేషన్ చేసింది అని మాట్లాడే ప్రతిపక్ష నాయకులు నిజ, నిజాలు కూడా తెలుసుకోవాలి అని అన్నారు. సీతక్క ప్రజా నాయకురాలు, ఏ ఒక్కరిని కూడా బాధించే వ్యక్తి కాదని, ప్రజలందరూ తనవాళ్లై అని అనుకునే మహా నాయకురాలు అని, రాజకీయంగా ఎదగాలని ప్రతి ఒక్క విషయాన్ని సీతక్క పై దుద్దుతూ అసత్య ప్రచారాలు చేస్తూ శునకానందంపొందుతున్నారని అన్నారు. ఇంకోసారి సీతక్క గారిని నిజ, నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## కేసముద్రం సర్కిల్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ నిర్ణయం.

### హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు పాలాభిషేకం



కేసముద్రం, సెప్టెంబర్ 30(నంది పత్రిక): కేసముద్రం మండలానికి సర్కిల్ ఆఫీస్ మంజూరైన సందర్భంగా మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నందు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు బాణసంచాలు కాల్చి సర్కిల్ ఆఫీస్ మంజూరుకు కృషి ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డిల చిత్రపటానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పిసిసి సభ్యులు దస్రు నాయక్, ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, బండారు దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సిహెచ్ వసంతరావు, ఓలం రమేష్, ఎండీ ఆయూబ్ ఖాన్, మాజీ సర్పంచులు సాంబయ్య, భూక్య శ్రీను, సీనియర్ నాయకులు వేములు శ్రీనివాస్ రెడ్డి, ఓలం కృష?మూర్తి, మాజీ ఉప సర్పంచ్ లు పోలేపాక నాగరాజు, బానోత్ వెంకన్న, రఫీ, గ్రామ అధ్యక్షులు కొంగ సురేష్, సామ సుధాకర్, మాజీ వార్డు మెంబర్ బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, పోకల శ్రీనివాస్, ఎండీ తాజోద్దీన్, ఎండీ రషీద్ ఖాన్, ఎండీ నవాజ్ అహ్మద్, కమల్, నయీం, పరకాల కుమార్, భూలోకరెడ్డి, అల్లం నిరంజన్, నరేష్, బనిశెట్టి వెంకటేష్, ఎలెందర్, విక్కి, ప్రభు, ఆంగోత్ బాల, మామిడిశెట్టి మల్లయ్య, ఉప్పలయ్య, ఉప్పునూతల శ్రీను, తోట అఖిల్, తరాల వీరేష్, కొట్టే రాకేష్, బద్య, ముజ్జు షేక్, పాల ముఖేష్, హరికృష్ణ?, ఎండీ సమీర్, అభి, కొల్లూరు శ్రీనివాస్, దుశాంత్, నేతాజీ, దీపక్, బాలు, తోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఆరోగ్యం బాగుండాలని



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 30 నంది పత్రిక ప్రొద్దుటూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం బొల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆయన ఆరోగ్యం బాగుండాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఏ టువంటి ఇబ్బందులు కలగకుండా దేవుడు చల్లగా చూడాలని ప్రొద్దుటూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం చేయించడం జరిగింది .కార్యక్రమంలో ప్రొద్దుటూరు పత్తి శివ కళ్యాణ్, బొల్లవరం వెంకటేశ్వర స్వామి డైరెక్టర్ రామాంజి ప్రసాద్, మాదాసు మురళి ,మంది శివ, సుంకర మురళి ,రామారావు, బాబ్జి ,అశోక్ ,లక్ష్మణ్ సింగ్, జనసేన వీర మహిళ అయిషా, నాగ ముని, పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా దసరా నవరాత్రులు.



శిరివెళ్ల:- (నంది పత్రిక) సిరివెళ్లమండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల ఆలయంలో నవరాత్రులలో భాగంగా తొమ్మిదవ రోజు దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. దుర్గాష్టమి సందర్భంగా. మాజీ కమిటీ ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు వంక దారి విశ్వనాథం అమ్మవారికి కొత్తగా తయారు చేయించిన బంగారు ఆభరణాలు వంకి మరియు ముక్కెర దాదాపు ఆరు లక్షల రూపాయల విలువగల బంగారు ఆభరణాలు తమ ఇంటి వద్ద నుండి మంగళ వాయిద్యాలతో అమ్మవారి శాలకు చేరుకొని అమ్మవారికి సమర్పించారు తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు వి చెన్నకేశవ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బంగారు ఆభరణాలు అలంకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వంకదారి విశ్వనాథం. మాజీ సెక్రెటరీ నాగేళ్ల నాగరాజు గండికోట పార్థుడు సముద్రాల రామకృష్ణ? మాజీ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే కొత్త కృష్ణచైతన్య రెడ్డి



కడప జిల్లా బ్యూరో సెప్టెంబర్ 30 నంది పత్రిక కడప జిల్లా నూతన ఎస్పీ నచికేత్ ని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష?చైతన్య రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలో తాజా పరిస్థితులపై చర్చించారు.

## ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడి తండ్రికి పరామర్శ.

కేసముద్రం, సెప్టెంబర్ 30(నంది పత్రిక): మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.భూక్య మురళీ నాయక్ వ్యక్తిగత సహాయకుడు గుగులోతు నరేష్ నాయక్ తండ్రి గుండె జబ్బు సమస్యతో బాధపడుతుండడంతో మహబూబాబాద్ ధరణి హాస్పిటల్లో చేర్పారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం ధరణి హాస్పిటల్ కి వెళ్లి నరేష్ తండ్రి గుగులోత్ జేత్రం ను పరామర్శించారు. నరేష్ తండ్రి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



## సౌదీలో అనంతపురం వాసి కన్నీటి గాథ...

కన్న కొడుకు ప్రాణాలు కాపాడుకునేందుకు, చేసిన అప్పులు తీర్చేందుకు సౌదీ అరేబియా వెళ్లిన ఓ తండ్రి అక్కడ నరకయాతన అనుభవిస్తున్నాడు. యజమాని పెట్టే చిత్రహింసలు భరించలేక, ప్రాణభయంతో గత పది రోజులుగా ఓ మసీదులో తలదాచుకుంటూ అత్యంత దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. అనంతపురానికి చెందిన నిజాం అనే వ్యక్తి ఎదుర్కొంటున్న ఈ కన్నీటి గాథపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించి, అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

## మహిళల ప్రపంచకప్‌లో భారత్ బోణీ.. శ్రీలంకపై ఘనవిజయం

మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు అద్భుతమైన బోణీ కొట్టింది. నిన్న శ్రీలంకతో జరిగిన తొలి మ్యాచ్‌లో 59 పరుగుల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం-డీఎల్ఎస్) ఘన విజయం సాధించింది. ఒక దశలో 124 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును ఆల్‌రౌండర్లు దీప్తి శర్మ, అమన్‌జోత్ కౌర్, స్నేహ్ రాణా తమ ప్రదర్శనతో గట్టెక్కించారు. బ్యాట్‌తో అర్ధసెంచరీ చేసి, బంతితో మూడు వికెట్లు పడగొట్టిన దీప్తి శర్మ, ఈ ఘనత సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. వర్షం కారణంగా 47 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలత బ్యాటింగ్ చేసిన భారత్, శ్రీలంక బౌలర్ ఇనోక రణవీర (4/46) దెబ్బకు కుదేలైంది. కేవలం రెండు ఓవర్ల వ్యవధిలో నాలుగు కీలక వికెట్లు కోల్పోయి పతనం అంచున నిలిచింది. ఈ క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన దీప్తి శర్మ (53), అమన్‌జోత్ కౌర్ (57) అద్భుతంగా పోరాడారు.

# కుమ్మేసిన నైరుతి

### దేశంలో 8 శాతం అధికంగా వర్షపాతం
### అత్యధికంగా కురిసే చిరపుంజిలో వర్షాభావం

దేశంలో ఈ నైరుతి రుతు పవనాల సీజన్‌లో వర్షాలు అధికంగా కురిశాయి. సాధారణం కంటే 8 శాతం అదనంగా వర్షపాతం నమోదైంది. మేఘ విస్ఫోటనాలు(క్లౌడ్ బరస్ట్), కొండచరియలు, మట్టిపెళ్లలు విరిగిపడటం వంటి పలు సంఘటనలు జరిగినా ఇది 'చాలా విజయవంతమైన రుతుపవనాల సీజన్' అని ఐఎండీ చీఫ్ మ ృత్యుంజయ్ మహాపాత్ర మంగళవారం ఆన్‌లైన్ విలేకరుల సమావేశంలో చెప్పారు. జూన్‌లో 8.9్న, జూలైలో 4.8్న, ఆగస్టులో 5.2్న, సెప్టెంబరులో 15.3్న అధికంగా వర్షాలు కురిశాయన్నారు. భారతదేశ సాధారణ వర్షపాతం 868.6 మిల్లీమీటర్లు కాగా, 937.2 మిల్లీమీటర్ల(8్న అధికంగా) వర్షాలు పడ్డాయన్నారు. తూర్పు, ఈశాన్య భారతంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యిందని చెప్పారు. సాధారణ వర్షపాతం 1367.3 మిల్లీమీటర్లు కాగా 20 శాతం తక్కువగా 1089.9 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైందన్నారు. బిహార్, మేఘాలయ, అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో తీవ్ర వర్షాభావం నెలకొందన్నారు. గత 20 ఏళ్లుగా ఆ ప్రాంతంలో వర్షాలు తగ్గుతున్నట్టు తెలిపారు. ఇక వాయవ్య భారతంలో సాధారణం కంటే 27.3 శాతం ఎక్కువగా వర్షపాతం నమోదైందన్నారు. వాయవ్య భారతంలోని అన్ని జిల్లాల్లోనూ జూన్, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సాధారణం కంటే అధికంగా వర్షాలు కురిశాయన్నారు. మధ్య భారతంలో సాధారణం 978 మిల్లీమీటర్లు కాగా 15.1శాతం అధికంగా 1125.3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైందని, దక్షిణ భారతంలో (సాధారణం 716.2 మిల్లీమీటర్లు) కంటే 9.9్న అధికంగా వర్షాలు కురిశాయని తెలిపారు.



**వాతావరణ మార్పులతో హెచ్చుతగ్గులు** ఈఏడాది నైరుతి సీజన్‌లో అనేక అసమానతలు చోటుచేసుకున్నాయి. కొన్నిచోట్ల కుంభవ ృష్టి వర్షాలతో అపార నష్టం వాటిల్లగా, మరికొన్నిచోట్ల దుర్భిక్షం నెలకొంది. ఇంకొన్నిచోట్ల రోజుల తరబడి పొడి వాతావరణం కొనసాగింది. ప్రపంచంలోనే అత్యధిక వర్షపాతం నమోదయ్యే చిరపుంజిలో ఈ ఏడాది అనేకరోజులు వర్షాభావం కొనసాగింది. మహారాష్ట్రలోని పుణే జిల్లా సహ్యాద్రి పర్వత ప్రాంతాలకు చెందిన తమ్హిని ఘాట్‌లో 9,194 మి.మీ. వర్షపాతం కురవడంతో కొత్త రికార్డు నమోదైంది. తూర్పు, ఈశాన్య భారతంలో వర్షాలు తగ్గుతున్న తీరు ఆందోళనకరంగా ఉంది. మే 24న కేరళలోకి ప్రవేశించిన రుతుపవనాలు ప్రస్తుతం ఉత్తరాదిలో ఉన్నాయి. దేశం నుంచి నిష్క్రమించడానికి మరికొన్ని రోజుల సమయం పడుతుంది. అయినా సెప్టెంబరు 30తోనే సీజన్ ముగిసినట్టు పరిగణిస్తారు. కాగా, వాతావరణ మార్పుల ప్రభావంతో 2021 నుంచి వర్షపాతం తీవ్రత పెరుగుతోంది. ఈ ఏడాది 2109 ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ, 303 చోట్ల కుంభవ ృష్టిగా వర్షాలు కురిశాయి.

## శరవేగంగా ప్రజల సమస్యలపై స్పందిస్తున్న సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 30 నంది పత్రిక ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలో అకాల వర్షాలకు ప్రధాన కాలువలలో మురుగు పేరుకొనిపోవటంతో వర్షపు నీటితోపాటు మురుగునీరు రోడ్లపై ఇచ్చేది ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కల్పించిన నేపథ్యంలో, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తక్షణమే స్పందించి మురుగు కాలువలో పూడిక పనులు చేపట్టారు. రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద నుండి గడిచిన నాలుగు రోజులుగా ప్రారంభమైన పూడిక తీత పనులు నేడు లింగాపురం, ఖాదరాబాదు, పలు గ్రామాలలో కాలువలలో పూడిక పనులు దగ్గర ఉండి పర్యవేక్షించారు.

## ఆంధ్రప్రదేశ్లో రెండు కార్పోరేషన్లకు డైరెక్టర్లను నియమించిన కూటమి ప్రభుత్వం..



కడప జిల్లా బ్యూరో సెప్టెంబర్ 30 నంది పత్రిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ గా కడప జనసేన పార్టీ నాయకులు కె. సురేష్ బాబు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. జనసేన పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు గా డైరెక్టర్ పదవిని ఇచ్చిన ప్రభుత్వం. .పదవికి సహకారం అందించిన జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపిన జనసేన నాయకుడు కె. సురేష్ బాబు

## మహిషాసుర మర్ధినీ అలంకారంలో వెలుగోడు శ్రీ వాసవీ మాత దర్శనం



వెలుగోడు, సెప్టెంబర్ 30 (నంది పత్రిక):స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర అశ్వయుజ శుద్ధ అష్టమి, దుర్గాష్టమి సందర్భంగా మంగళవారం నాడు వెలుగోడు పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి (శ్రీ వాసవీ) దేవస్థానంలో ప్రత్యేక అలంకారాలు నిర్వహిస్తారుమహిషాసుర మర్ధినీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దైవాలంకారంలో దేవి శ్రీముఖాన్ని సంపూర?ంగా అలంకరించి, సంప్రదాయ గోపుర శోభతో పాటు బంగారు కిరీటాలు, ఆభరణాలతో మాతను అలంకరించారు. ఆలయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం అర్చకులు శుద్ధి, నైరుత్య పూజలు నిర్వహించి మందిరాన్ని శుభ్రపరిచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అపార సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. దంపతులు, వ ృద్ధులు, చిన్నారులు ప్రత్యేక ఉత్సాహంతో ఉన్నారు. అమ్మ వారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, అర్చనలు చేశారు. అనంతరం భక్తసేవకులు ప్రసాదాలను పంపిణీ చేశారు.వేడుకల్లో భాగంగా ప్రత్యేక దీపప్రజ్వలనాలు, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు శాంతి, ఐశ్వర్యం కలగాలని అమ్మవారి సన్నిధిలో ప్రార్థనలు చేశారు. ఆలయ వాతావరణం ఆధ్యాత్మిక శోభతో నిండిపోగా, భక్తులు అమ్మవారి మహిషాసుర మర్ధినీ రూప దర్శనం వారికి ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదించిందని ఆనందం వ్యక్తం చేశారు.

# ఆలయాలు, టాయిలెట్లు ఒకటేనా..



### ఇదే సలహా చర్చికో, మసీదుకో ఇవ్వగలరా? షర్మిల వ్యాఖ్యలు దురద ృష్టకరం: మంత్రి ఆనం

'ఆలయాలు కట్టే బదులు సమాజానికి అవసరమైన టాయిలెట్లు కట్టాలని సలహా ఇస్తారా? కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ద ృష్టిలో ఆలయాలు, టాయిలెట్లు ఒకటేనా..? ఇదే సలహా చర్చికో, మసీదుకో ఇవ్వగలరా..? అయినా షర్మిలకు ఆస్తుల గురించి తప్ప ఆధ్యాత్మికత గురించి ఏం తెలుసు?' అంటూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరులో మండిపడ్డారు. 'హిందూ ధర్మంపై షర్మిల వ్యాఖ్యలు దురద ృష్టకరం. ఆ వ్యాఖ్యలు ఆమె సొంత విధానమా? లేక కాంగ్రెస్ పార్టీ విధానమో స్పష్టం చేయాలి. మత మార్పిళ్లు చేయడమే వ ృత్తిగా పెట్టుకున్న వారికి దేవాలయాల నిర్మాణం నచ్చకపోవడమనేది ఆశ్యర్యాన్ని కలిగించడం లేదు. తిరుమల శ్రీవెంకటేశ్వరుని విరాళాల సొమ్ము దోచుకున్నప్పుడు సైలెంట్‌గా ఉన్న షర్మిల ఇప్పుడు దేవాలయాల నిర్మాణాలపై మాత్రం తెగ విమర్శలు చేస్తున్నారు. దళితవాడల్లో గుళ్లు నిర్మిస్తే ఇతర మతాలకు నష్టం జరుగుతుందనే ఆందోళన షర్మిలలో కనిపిస్తోంది. టీటీడీ అనేది ప్రభుత్వ ఖజానా కాదు. ఆ సంస్థకు వచ్చే విరాళాలను వినియోగించడానికి ప్రత్యేక నిబంధనలు ఉంటాయి. వాటికి అనుగుణంగానే ఖర్చు పెట్టాలి' అని మంత్రి ఆనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తలెత్తుకునే పరిస్థితి లేదని, షర్మిల స్థాయికి మించి మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు. వైఎస్ అన్ని మతాలను గౌరవిస్తే, వారి పిల్లలు హిందూ మతాన్ని ప్రతిసారీ ద్వేషిస్తున్నారని ఆనం మండిపడ్డారు.

**ప్రజల నుంచే విరాళాలు...** 'రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో దళిత, గిరిజన కాలనీల్లో 5,000 ఆలయాలను నిర్మించనున్నాం. వీటికి అవసరమైన నిధులను ప్రజల నుంచే విరాళాలుగా సేకరించనున్నాం' అని మంత్రి ఆనం తెలిపారు. నవంబరులో వెయ్యి ఆలయాల విస్తరణాభివ ృద్ధి పనులు చేపడుతున్నాం. 926దేవాలయాల్లో పాలకవర్గాలఏర్పాటుకు నోటిఫికేషన్లు జారీ చేశాం' అని మంత్రి తెలిపారు.

**దళిత వాడల్లో ఆలయాలు వద్దా: వల్లూరు** తిరుమల వెంకన్నకు భక్తులు సమర్పించిన ముడుపులతో దళిత వాడల్లో వెంకటేశ్వర స్వామి ఆలయాలు నిర్మిస్తే క్రైస్తవ మతాన్ని ఆచరించే పీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు ఇబ్బంది ఎంటి? అని బీజేపీ నేత వల్లూరు జయప్రకాశ్ నారాయణ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. 'తిరుమల కొండపై ఆమె కుటుంబం ఎప్పుడూ విషం కక్కుతూనే ఉంది. ఏడు కొండలు కాదన్న తండ్రి, లడ్డూను కల్తీ చేయించిన అన్న, దళిత వాడల్లో ఆలయాలే వద్దంటోన్న చెల్లి. హిందూ దళితులున్న కాలనీల్లో చర్చిల నిర్మాణంపైనా షర్మిల ఇలాగే స్పందిస్తారా?' అంటూ వల్లూరు నిలదీశారు.

**ఆటో డ్రైవర్లకు 435 కోట్లు** 2.90 లక్షల మందికి సాయం: నసీర్ 'జగన్ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటే భయపడే పరిస్థితులు ఉన్నాయి. నేడు కూటమి ప్రభుత్వం వారికి ఆర్థిక భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటుంది' అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. 'యువగళం పాదయాత్రలో మంత్రి లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం క్యాబ్, ఆటోడ్రైవర్లకు అండగా నిలుస్తూ వారికి రూ.15 వేలు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ పథకం అమలుకు రూ.435 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించింది. అక్టోబరు 4న సుమారు 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేయబోతున్నాం' అని ఎమ్మెల్యే తెలిపారు.

## పోలవరం నిర్వాసితులకు ఒకే దఫాలో పరిహారమివ్వకపోతే ఎలా

### విడతలవారీ చెల్లింపులతో అసంత ృప్తి
### కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ ఆగ్రహం



పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఒకే దఫాలో సహాయ పునరావాస మొత్తాన్ని అందజేయకపోవడంపై కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ అసహనం వ్యక్తం చేసింది. కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ ల్యాండ్ అండ్ ఎన్విరాన్‌మెంట్ విభాగం కమిషనర్ శైలేషకుమార్ సింగ్ జాతీయ హెూదా ప్రాజెక్టులు నిర్మిస్తున్న రాష్ట్రాలతో మంగళవారం వీడియో కానారేన్స్‌లో సమీక్ష జరిపారు. ఆయా ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందరరేగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం చెల్లింపులను పరిశీలించారు. మొదటి దశలో భూసేకరణ కోసం రూ.12,832 కోట్లను చెల్లించాల్సి ఉండగా.. రూ.6,609 కోట్లు మాత్రమే ఇవ్వడంపై పెదవివిరిచారు. నిర్మించిన పునరావాస కాలనీల నిర్వహణ జలవనరులశాఖ చేపట్టకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. నిర్వాసితులకు ఒకేదఫాలో సహాయ పునరావాస పరిహారం చెల్లిస్తే.. ప్రభుత్వం తమకు సరైన నష్టపరిహారం ఇచ్చిందన్న సంతోషం వ్యక్తమవుతుందని కేంద్రం అభిప్రాయపడింది. విడతలవారీ చెల్లింపులతో ప్రభుత్వంపై అసంత ృప్తి పెరుగుతుందని పేర్కొంది. నిర్వాసితులకు సహాయ పునరావాసం చెల్లింపులకు అధికప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది.

## వంద శాతం పంటల సాగు

ఈ వానాకాలంలో పంటల సాగు వంద శాతం పూర్తయింది. రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర?ం 1,32,44,305 ఎకరాలు కాగా... ఇప్పటివరకు 1,33,09,765 ఎకరాల్లో పంటలు సాగుచేసినట్లు వ్యవసాయశాఖ నివేదికలో వెల్లడించింది. సుమారు 133.10 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగుచేయటం ద్వారా సాధారణం కంటే 0.5 శాతం విస్తీర?ం ఈసారి పెరిగింది. ప్రధాన పంటలైన వరి 67.31 లక్షల ఎకరాల్లో, పత్తి 45.95 లక్షల ఎకరాల్లో, మొక్కజొన్న 6.45 లక్షలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాల్లో సాగుచేశారు. మిగిలిన విస్తీర?ంలో పప్పు ధాన్యాలు, నూనె గింజ లు, ఇతర పంటలు సాగుచేశారు. నిరుడు ఖరీఫ్‌లో 129 లక్షల ఎకరాల్లో మాత్రమే రైతులు పంటలు సాగుచేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇక ఖరీఫ్ కొనుగోళ్ల సీజన్ అక్టోబరు 1 నుంచి ప్రారంభమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ధాన్యం సేకరణ కూడా దేశవ్యాప్తంగా అక్టోబరు నుంచే శ్రీకారం చుడుతుంది. ధాన్యం సేకరించే ఎఫ్‌సీఐ అయినా, పత్తి కొనుగోళ్లు చేసే సీసీఐ అయినా... రాష్ట్రంలో వరి, పత్తి కాకుండా మొక్క జొన్న, జొన్న, సోయాబీన్ లాంటి ఇతర పంటలను కొనుగోలుచేసే మార్క్‌ఫెడ్ కూడా అక్టోబరు నుంచి ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ప్రారంభిస్తాయి. అయితే నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో ముందస్తుగా ధాన్యం వస్తే... కొనుగోలు కేంద్రాలు తెరవాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. ధాన్యం సేకరణకు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోంది. అయితే, పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఇంకా స్పష్టత రాలేదు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ప్రారంభం అవుతున్నా.. ఎప్పుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామనే విషయాన్ని సీసీఐ వెల్లడించలేదు. జాబ్ వర్క్ కోసం సీసీఐ పిలిచిన టెండర్లలో కూడా జిన్నింగ్, ప్రెస్సింగ్ మిల్లర్లు పాల్గొనలేదు. ఈ అంశంపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తాజాగా ద ృష్టిసారించారు. పత్తి కొనుగోళ్లపై కొద్దిరోజుల్లో స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.



## పాముకాటుతో మహిళ మృతి



మండల కేంద్రంలో ఒక మహిళ పాముకాటుకు గురై మ ృతిచెందారు. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం.. మునగపాకకు చెందిన వేగి ఆదిలక్ష్మి (51) మంగళవారం సాయంత్రం పొలానికి వెళ్లారు. అక్కడ అరటి తోటలో పని చేస్తుండగా పాము కాటు వేసింది. కొద్దిసేపటి తరువాత పొలానికి వెళ్లిన పెద్ద కుమారుడు నాగేశ్వరరావు.. అపస్మారకస్థితిలో పడి వున్న తల్లిని చూసి ఆందోళన చెందాడు. నోటి నుంచి నురగ రావడం, కాలిపై పాము కాట్లు కనిపించడంతో వెంటనే అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు చెప్పారు. ఆదిలక్ష్మి భవానీ దీక్షలో ఉన్నారు. జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యురాలిగా వున్న ఆదిలక్ష్మి మ ృతిచెందడం బాధాకరమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు టెక్కలి పరశరాం అన్నారు.

## ఆటోడ్రైవర్లకు భరోసా

'ఆటోడ్రైవర్ సేవలో' పథకానికి జిల్లాలో 25,193 మందిని అర్హులుగా అధికారులు గుర్తించారు. 784 దరఖాస్తులను తిరస్కరించగా, మరో 329 దరఖాస్తులు వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు 'వాహనమిత్ర' పథకం కింద ఏడాదికి రూ.పది వేలు చొప్పున అందజేసేది. అయితే దానికి రెండు రెట్లు అధికంగా ఆటోడ్రైవర్ల నుంచి జరిమానాల రూపంలో తిరిగి వసూలుచేసేది. దీంతో ప్రభుత్వం తమ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆటోడ్రైవర్లు ఆవేదన వ్యక్తంచేసేవారు. ప్రస్తుతానికి వస్తే...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 'స్త్రీశక్తి పథకం' కింద ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించింది. దాంతో ఆటోలకు డిమాండ్ కాస్త తగ్గడంతో వారంతా తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. 'ఆటోడ్రైవర్ సేవలో' పేరుతో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున అందజేస్తానని ప్రకటించారు. ఈ పథకం కింద అర్హులైన వారంతా సెప్టెంబరు 17లోగా దరఖాస్తు చేసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. జిల్లావ్యాప్తంగా 26,314 మంది 'ఆటోడ్రైవర్ సేవలో' పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆనందపురం మండలం నుంచి 1,472 మంది, భీమిలి నుంచి 1,206, పద్మనాభం నుంచి 693, పెందుర్తి నుంచి 992, జీవీఎంసీ జోన్-1 నుంచి 656, జీవీఎంసీ జోన్-2 నుంచి 4,254, జోన్-3 నుంచి 2,679, జోన్-4 నుంచి 2,011, జోన్-5 నుంచి 4,640, జోన్-6 నుంచి 4,543, జోన్-7 నుంచి 3,168 దరఖాస్తులు అందాయి.

## ప్రత్యేక రైలు వెలవెల

దసరా పండుగ రద్దీనిఇ ద ృష్టిలో పెట్టుకొని దక్షిణ మధ్య రైల్వే అధికారులు సికింద్రాబాద్-అనకాపల్లి మధ్య ప్రవేశ పెట్టిన ప్రత్యేక రైలుకు స్పందని కొరవడింది. 07059 నంబరుతో ప్రతి సోమవారం సాయంత్రం సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం అనకాపల్లికి చేరుతుంది. 07060 నంబరుతో ప్రతి మంగళవారం సాయంత్రం అనకాపల్లి నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం సికింద్రాబాద్‌కు చేరుతుంది. మంగళవారం ఉదయం 22 బోగీలతో అనకాపల్లి వచ్చిన రైలు, సాయంత్రం 5.35 గంటలకు తిరిగి ఇక్కడి నుంచి బయలుదేరింది. అయితే ఏ బోగీలో కూడా పట్టుమ పది మంది ప్రయాణికులు కూడా లేరు. ఏసీ బోగీలు పూర్తిగా ఖాళీగా కనిపించాయి. సెకండ్ క్లాస్ జనరల్, స్లీపర్ కోచ్‌లలో మాత్రమే విజయవాడ వెళ్లే భవానీ మాలధారులు కనిపించారు. ప్రత్యేక రైలు సర్వీసుపై తగిన ప్రచారం చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పైగా విశాఖపట్నం నుంచి కాకుండా అనకాపల్లి నుంచి నడపడం కూడా ఒక కారణమని అంటున్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com